


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

పోలవరం ప్రాజెక్టును 4 ఏళ్లుగా పట్టించుకోకపోవడంతో నేడు ప్రశ్నార్ధకంగా మారింది. జగన్‌రెడ్డికి కమీషన్ల మీద ఉన్న ధ్యాస ప్రాజెక్టు పూర్తిపై లేదు. ప్రాజెక్టును కట్టకపోగా, ఇలా నిర్వీర్యం చేయడాన్ని ఖండిస్తూ... పోలవరంపై జగన్‌రెడ్డి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టాలని టీడీపీ అధికారంలోకి రాగానే బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అంకితమవుతాం.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## మరోసారి టీడీపీ ఆఫీసుకు సీఐడీ నోటీసులు

2

## తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే కుట్రలు

దొంగఓట్ల నమోదులో కథ... స్క్రీన్ ప్లే.. డైరెక్షన్ అంతా జగన్ రెడ్డిదే: విజయ్‌కుమార్

5

## గిరిజనులపై దారుణాలను అరికట్టేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని అదేశించండి

- గవర్నర్‌కు టీడీపీ ఎస్టీ నేతల వినతి

2

# బీటెక్ రవి అరెస్ట్

### విమానాశ్రయం వద్ద ఆందోళన చేశారని 10 నెలల క్రితం కేసు



2

## రవికి ఏం జరిగినా జగన్‌దే బాధ్యత: లోకేష్

అమరావతి: బీటెక్ రవికి ఏం జరిగినా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిదే బాధ్యత అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. పుట్టిన ఊరు, గెలిచిన నియోజకవర్గం అయిన పులివెందుల వెళ్లాల్సి వచ్చినా జగన్ రెడ్డి గజగజా వణుకుతున్నాడని ఒక ప్రకటనలో లోకేష్ ఎద్దేవా చేశారు.

పరదాలు, బారికేడ్లు, ముందస్తు అరెస్టులు, దుకాణాల మూసివేత, చెట్ల నరికివేత ఇన్ని చేసినా ఓట్లేసిన జనాన్ని చూడాలంటే జగన్ రెడ్డికి భయం. సొంత నియోజకవర్గ ప్రజల్ని ఎదుర్కోలేని పిరికి పంద జగన్. తన ఎన్నికల ప్రత్యర్థి, టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవిని చూసినా భయపడుతున్నాడు. రాజకీయ కక్షసాధింపుకి పోలీసుల్ని పార్టీ కార్యకర్తల్లా వాడుకుంటున్నాడు. రవి అక్రమ అరెస్ట్‌ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయనకి ఏం జరిగినా జగన్, పోలీసులదే బాధ్యత అని లోకేష్ స్పష్టం చేశారు.

## రవి అరెస్ట్ జగన్‌రెడ్డి సైకో తత్వానికి నిదర్శనం

### పులివెందుల ప్రజల పక్షాన పోరాడుతున్నందుకే అక్రమ అరెస్ట్: అచ్చెన్నాయుడు

అమరావతి: పులివెందులలో కూడా జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది.. అందుకే అక్రమ కేసులతో తెలుగుదేశంపార్టీ నాయకులు బీటెక్ రవిని వేధిస్తున్నారు. పులివెందుల్లో జగన్ పునాదులు కదలటం ఖాయం. అక్రమ కేసులతో టీడీపీ నాయకులను అడ్డుకోలేరు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరికపు పాలనలో ఉన్నామా?.. అధికారం ఎవరికి శాశ్వతం కాదు. పులివెందులలో జగన్మోహన్‌రెడ్డి అసమర్థతను బీటెక్ రవి ఎండగడుతున్నారనే ఉద్దేశంతోనే వేధింపులకు పాల్పడుతున్నారు. డ్రాగో రాజ్యాంగం లోని అరాచకత్వం, రాజారెడ్డి రాక్షసత్వ పర్వాలు కలగలిపి నవ్యాంధ్రను నరకానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాయి. బీటెక్ రవికి ఏమైనా జరిగితే ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి.

# జగన్ పేర్ల పిచ్చికి పేదలు బలి: యనమల




- రంగులు, పేర్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదు
- కేంద్రం వద్దన్నా మారని తీరు.. నిలిచిన రూ. 6 వేల కోట్ల నిధులు
- రాష్ట్రం కోల్పోయిన నిధులకు జగన్ నైతిక బాధ్యత వహించాలి
- కేంద్ర నిధులు దుబారా కార్యక్రమాలకు మళ్లింపు
- నాలుగున్నరేళ్లలో దారి మళ్లిన రూ.71,449కోట్ల నిధులు

2

## పేదల ప్రాణాలతో చెలగాటమా!

### ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే విడుదల చేయండి: లోకేష్



అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రాణలతో చెలగాటమాడుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోతే సేవలు నిలిపివేస్తామని నెట్‌వర్క్ ఆసుపత్రులు హెచ్చరిస్తున్నందున తక్షణం బకాయిలు చెల్లించాలని మంగళవారం ఒక ప్రకటనలో లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పటల్స్‌కు గత ఆరునెలలుగా జగన్ సర్కారు రూ.1000 కోట్లరూపాయలు బకాయిలు పెట్టినందున ఈ నెల 27వ తేదీ నుంచి వైద్యసేవలు నిలిపివేస్తామని ఏపీ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి లేఖ రాయడం రాష్ట్రంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతోంది. కరోనా విపత్తు సమయంలో సాక్షాత్తు సీఎం సొంత జిల్లా కడపలో ఆసుపత్రుల ముందు ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందించబోమని బోర్డులు పెట్టినపుడే జగన్‌రెడ్డి పనితనమేమిటో రాష్ట్రప్రజలకు అర్థమైంది. చేతగాని పాలనతో ఖజానాను దివాలా తీయించిన ముఖ్యమంత్రి ముఖం చూసి కాంట్రాక్టర్లు పరారు కావడం చూశాం.

స్కూలు పిల్లలకు ఇంటర్నల్ ఎగ్జామ్స్ నిర్వహించడానికి పేపర్లకు దిక్కులేక వాట్సాప్‌లో ప్రశ్నాపత్రాలను పంపించిన విచిత్రమైన పరిస్థితిని కూడా చూశాం. నాలుగున్నరేళ్లుగా అస్తవ్యస్తమైన ఆర్థిక విధానాలతో ట్రిపుల్ ఏ ప్లస్‌గా ఉన్న రాష్ట్ర పరపతిని ట్రిపుల్ బీ ప్లస్ కు దిగజార్చారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు కేటాయించకుండా లక్షలాది నిరుపేదల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేసి పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## వియ్ హేట్ జగన్ అని.. దళితులు నినదిస్తున్నారు: వర్ల



- సామాజిక సాధికార బస్సుయాత్ర దళితవాడల్లో చేసే దమ్ముందా జగన్?
- దళిత న్యాయవాది విజయ్ కుమార్‌కు న్యాయం చేయాలి
- దళిత ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు వైసీపీలో గౌరవం లేదు

4

## జగన్ రెడ్డి ఇసుక దోపిడీపై వాస్తవాలు తొక్కిపెడుతున్నారు!

### గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే: పట్టాభి



- విషప్రచారం మాని, మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలి
- జేపీ వెంచర్స్ సంస్థ కాలపరిమితి నిజంగా ప్రభుత్వం పొడిగిస్తే, డాక్యుమెంట్లు ఎందుకు బయటపెట్టడం లేదు?
- రాష్ట్రంలో ఇసుకతవ్వకాలు జేపీ వెంచర్స్ సాగిస్తుంటే జీఎస్టీ రిటర్నులు ఎందుకు ఫైల్ చేయడం లేదు?
- రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు జగన్‌రెడ్డి, ఇసుకమాఫియా చేతుల్లోనే

6

# జగన్ పేర్ల పిచ్చికి పేదలు బలి: యనమల

- రంగులు, పేర్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదు
- కేంద్రం వద్దన్నా మారని తీరు.. నిలిచిన రూ. 6 వేల కోట్ల నిధులు
- రాష్ట్రం కోల్పోయిన నిధులకు జగన్ నైతిక బాధ్యత వహించాలి
- కేంద్ర నిధులు దుబారా కార్యక్రమాలకు మళ్లింపు
- నాలుగున్నరేళ్లలో దారి మళ్లిన 71,449 కోట్ల నిధులు

అమరావతి: బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి, అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను అవినీతి, దుబారా కార్యక్రమాలకు దారిమళ్ళించి జగన్ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. జగన్ పేర్ల పిచ్చి కారణంగా పలు పథకాలకు కేంద్రం నిధులు నిలిపివేయటంతో ఆయా పథకాల లబ్ధిదారులైన పేదలకు అన్యాయం జరుగుతోందని మంగళవారం ఒక ప్రకటనలో యనమల ఆవేదన వ్యక్తం చేశారు. 94పైగా కేంద్ర పథకాలకు జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయకపోవడంతో నాలుగేళ్లలో వేల కోట్ల రూపాయలు రాష్ట్రం కోల్పోవలసి వచ్చింది. బడుగు బలహీనవర్గాలు అభివృద్ధికి దూరమయ్యాయి. వ్యవసాయం నుండి ఆరోగ్యశాఖ వరకు, పరిశ్రమల నుండి సాగునీటి ప్రాజెక్టుల వరకు..ఇలా ప్రతిరంగానికి కేంద్ర ప్రభుత్వం విడుదలచేస్తున్న నిధులన్నింటినీ దారి మళ్లించడమే ఎజెండాగా జగన్‌రెడ్డి కుటిల పాలన కొనసాగిస్తున్నారు. నాలుగున్నరేళ్లలో 71,449కోట్ల నిధులు కేంద్రం నుంచి వచ్చిన నిమిషాల వ్యవధిలోనే దారి మళ్ళించి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. ఎడాపెడా ప్రజలపై భారాలు వేయడం, ఆస్తులు అమ్మేయడం, అధిక వడ్డీలకు అప్పులు తేవడం తప్ప అభివృద్ధి, సంక్షేమం అనే ఊసే లేకుండా జగన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని యనమల తప్పుబట్టారు.

### వ్యక్తిగత ప్రచారం కోసం రాష్ట్రానికి ద్రోహం

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో విద్య, వైద్య రంగాలు, పింఛన్లు, వ్యవసాయానికి సంబంధించి అనేక పథకాలు అమలవుతున్న విషయాన్ని కప్పిపుచ్చేందుకు జగన్ ప్రభుత్వం చేసిన కుట్రలకు రాష్ట్ర ప్రజలు బలవుతున్నారు. ప్రతి ప్రభుత్వ పథకం ముందు జగన్, వైఎస్సార్ పేర్లు చేర్చడంపై కేంద్ర ప్రభుత్వం రాత పూర్వకంగా అభ్యంతరం తెలియజేసినా తీరు మార్చుకోకపోవడంతో రూ.6వేల కోట్ల నిధులను నిలిపేశారు. ఇందుకు జగన్‌రెడ్డి బాధ్యత వహించాలి. దేశంలో



ఎక్కడా లేని విధంగా వ్యక్తిగత ప్రచారానికి ప్రజాధనాన్ని జగన్‌రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారు. 75 పథకాలకు జగన్, వైఎస్ఆర్ పేర్లు పెట్టుకోవడం రాచరిక పోకడలకు నిదర్శనం కాదా? మూలధన వ్యయం కోసం రావలసిన రూ.4 వేల కోట్లు నిలిచిపోవడానికి జగన్ రెడ్డే బాధ్యుడని యనమల ఆరోపించారు.

### ఇళ్ల నిర్మాణం కోసవ ఇచ్చిన నిధులనూ దారిమళ్లించారు

పేద, మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3,084 కోట్ల నిధులను సైతం జగన్ దారిమళ్లించారు. ఏడాదికి 5 లక్షల ఇళ్లు నిర్మిస్తామన్న హామీని అమలు చేయకుండా, కేంద్రం ఇళ్ల నిర్మాణం కోసం ఇస్తున్న నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారిమళ్ళించి పేద ప్రజలకు నిలువ నీడ లేకుండా చేస్తోంది. కరవు సాయం కోసం కేంద్రం నుంచి వచ్చిన రూ.900 కోట్ల నిధులను కూడా రైతులకు ఇవ్వని విషయం వాస్తవం కాదా? 14,15 ఆర్థిక సంఘం పంచాయతీల అభివృద్ధికి కేటాయించిన నిధులను సర్పంచ్‌ల డిజిటల్ కీ లను అక్రమంగా వాడి మాయంచేశారు. పంచాయతీల ఖాతాల్లోని నిధులను దారిమళ్ళించడం రాజ్యాంగ విరుద్ధమన్న విషయం వైసీపీ పెద్దలకు తెలియదా? ప్రభుత్వ చర్యతో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. పారిశుద్ధ్యం, తాగునీరు వంటి పథకాలకు కూడా బిల్లులు చెల్లించలేని దుస్థితికి దిగజార్చారు. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులు నిర్మిస్తూ ప్రజలకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న నిధులను కూడా దారిమళ్లించి గ్రామీణ ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారు. నాలుగున్నరేళ్లలో రూ.7,879 కోట్ల నిధులను దారిమళ్లించి లక్షలాదిమంది ప్రజలు ఇతర ప్రాంతాల కు వలసపోయేలా చేశాని యనమల విమర్శించారు.

## మరోసారి టీడీపీ ఆఫీసుకు సీఐడీ నోటీసులు

### పార్టీ ఖాతాకు వచ్చిన విరాళాల వివరాలు 18 లోపు ఇవ్వాలని ఆదేశం

అమరావతి, చైతన్యరథం: మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీయార్ భవన్‌కు ఆంధ్రప్రదేశ్ సీఐడీ మరోసారి నోటీసులు జారీచేసింది. స్కిల్ కేసుకు సంబంధించి 2015 నుండి 2019 మధ్య టీడీపీ ఖాతాకు వచ్చిన విరాళాల వివరాలను తెలపాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఈ మేరకు సీఐడీ కానిస్టేబుల్ ఎన్టీఆర్ భవన్‌కు వచ్చి కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబుకు నోటీసులు ఇచ్చి వెళ్లారు. కాగా దాదాపు ఎనిమిదేళ్ల క్రితం వివరాలు సమర్పించాలి కాబట్టి నాలుగు వారాల సమయం కావాలని టీడీపీ కోరగా అందుకు సీఐడీ తిరస్కరించింది. ఈ నెల 18వ తేదీలోపు విరాళాల వివరాలన్నీ అందజేయాలని నోటీసులో కోరింది. గతంలోనే టీడీపీ కార్యాలయానికి సీఐడీ నోటీసులు ఇచ్చింది. స్కిల్ కేసుకు సంబంధించి పార్టీ విరాళాల వివరాలు అందజేయాలన్న సీఐడీ ఆదేశంపై టీడీపీ హైకోర్టును ఆశ్రయించింది. క్రమం తప్పకుండా ఎన్నికల కమిషన్‌కు ప్రతి ఏడాదీ పార్టీ విరాళాల వివరాలన్నింటినీ అందజేస్తున్నా, ఆడిటింగ్ చేయిస్తున్నప్పటికీ సీఐడీ ఉద్దేశ్య పూర్వకంగా వేధించడంలో భాగంగానే విరాళాల వివరాలు అడుగుతోందని టీడీపీ పేర్కొంది. ఈ కేసు హైకోర్ట్‌లో విచారణలో ఉండగానే సీఐడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. కాగా సీఐడీ ఇచ్చిన నోటీసులపై న్యాయనిపుణులు, ఆడిటర్లలతో టీడీపీ చర్చిస్తోంది. కాగా స్కిల్ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరుపై బుధవారం హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సీఐడీ మరోసారి నోటీసులు ఇవ్వడం అనుమానాలకు తావిస్తోంది.

## బీటెక్ రవి అరెస్ట్

### విమానాశ్రయం వద్ద ఆందోళన చేశారని 10 నెలల క్రితం కేసు

కడప: టీడీపీ సీనియర్ నేత బీటెక్ రవిని కడప జిల్లా వల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. 10 నెలల క్రితం యువగళం ప్రారంభానికి ముందు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కడప నగరానికి వచ్చిన సందర్భంగా విమానాశ్రయం వద్ద ఆందోళన చేసి, పోలీసులపై దురుసుగా ప్రవర్తించారని బీటెక్ రవిపై కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఇప్పుడు అరెస్ట్ చేశారు. గన్ మెన్లు, డ్రైవర్‌ను వదిలేసి బీటెక్ రవిని వల్లూరు స్టేషన్‌లో ఉంచి, తరువాత కడపకు తరలించారు. మంగళవారం రాత్రి పులివెందుల నుంచి కడప వస్తుండగా బీటెక్ రవిని 20 మంది ఆగంతకులు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న రవి సతీమణి భయాందోళనకు గురై స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే రవికి సంబంధించిన ఎలాంటి సమాచారం తమకు తెలియదని పోలీసులు చెప్పటంతో.. రవిని తీసుకెళ్లిందెవరు.. అసలేం జరిగింది.. అనేది తెలియక కుటుంబ సభ్యులు



ఆందోళన చెందారు. ఈ ఘటనపై హెబియస్ కార్పస్ పిటిషన్ వేసేందుకు కుటుంబసభ్యులు సిద్ధమయ్యారు. అయితే తరువాత రవిని తామే అరెస్ట్ చేసినట్టు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. కడప సమీపంలో వల్లూరు పోలీస్ స్టేషన్ కు తీసుకెళుతున్నట్లు తెలిపారు. కాగా బీటెక్ రవికి ఏం జరిగినా సీఎం, పోలీసులదే బాధ్యత అని టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## గిరిజనులపై దారుణాలను అరికట్టేలా

# రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించండి

### గవర్నర్‌కు టీడీపీ ఎస్టీ నేతల వినతి

అమరావతి: గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను టీడీపీ ఎస్టీ నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఎం ధారునాయక్, టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు (ఏజెన్సీ) దొన్నుదొర, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య మంగళవారం గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జగన్ ప్రభుత్వం నిలిపివేసిన 16 గిరిజన సంక్షేమ పథకాలు పున:ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గిరిజన బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లుగా గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయి. గిరిజనులపై విచక్షణారహితంగా దాడులు జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం గిరిజనులకు ప్రసాదించిన హక్కులు కాలరాయబడుతున్నాయి. గిరిజనులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గిరిజనులకు మాత్రమే కల్పించే జీవో నెం.3 ను సుప్రీంకోర్టు రద్దు చేస్తే పక్క రాష్ట్ర ప్రభుత్వాలు అప్పీల్ చేయగా, వైకాపా ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదు. గిరిజనులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. దాదాపు 16 గిరిజన సంక్షేమ పథకాలను వైకాపా రద్దు చేసింది. రాష్ట్రంలో అనేక గ్రామాలలో విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక గిరిజనులు ప్రక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారు.



### రాష్ట్రంలో గిరిజనులపై జరిగిన కొన్ని దాడులు..

- కృష్ణాజిల్లాలో మోపిదేవి మండలం కే కొత్తపాళెం గ్రామంలో ముగ్గురు యానాది మహిళలపై దాడులకు పాల్పడ్డారు.
- ప్రకాశం జిల్లా ఒంగోలులో గిరిజన యువకుడు నవీన్‌పై దాడి చేసి నోట్లో మూత్ర విసర్జన చేశారు.
- కర్నూలులో భర్త కళ్లెదుటే గిరిజన ఆడబిడ్డపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు.
- గుంటూరు జిల్లా నకరికల్లు మండలం శివాపురం తండాలో రమావత్ మంత్రీ బాయిని వైసీపీ నాయకుడు శ్రీనివాస రెడ్డి ట్రాక్టర్ తొక్కించి హత్య చేశాడు.
- గుంటూరు జిల్లా, వినుకొండ మండలం, గరికపాడు లో సాంబశివరావు మూడావత్ అనే గిరిజనుడిపై అక్రమ కేసు బనాయించారు.
- కృష్ణా జిల్లా గంపలగూడెంలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడని బాణావత్ లక్ష్మణరావుపై అక్రమ కేసు పెట్టారు.
- గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి తండాలో ముదావత్ శివపై దాడి చేశారు.
- గుంటూరు జిల్లా వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లిలో కేతావత్ శంకుర బాయిను వేదింపులకు గురిచేశారు.
- నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలంలో యానాది కులానికి చెందిన ఈగ మహేష్‌పై దాడి చేసారు.
- అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం, గంగవరంలో కొండకాపు కులానికి చెందిన కనిగిరి రాజబాబుపై దాడి చేశారు.
- ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెవ నియోజకవర్గం డోర్నాల మండలం బోడేనాయక్ తండా, బొమ్మలపురంలో దేశావత్ కృష్ణ నాయక్ భూమిని కబ్జా చేశారు.
- అనంతపురం జిల్లా ముదిగుబ్బ మండలం రామస్వామి తండాలో హేమలతా బాయిని ఉద్యోగం నుంచి తొలగించి వేధించారు.
- ప్రకాశం జిల్లా, లింగసముద్రం మండలం ఎంగలపురంలో జగన్నాదం సురేష్ అనే గిరిజనుడిని వేధింపులకు గురిచేశారు.
- కృష్ణా జిల్లా, తిరువూరు నియోజకవర్గం కె.కొండూరులో భూక్యా కృష్ణను వేధింపులకు గురిచేశారు.
- తమ విజ్ఞప్తిని పరగణలోకి తీసుకుని గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరోధించేలా రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని గవర్నర్‌ను టీడీపీ నాయకులు కోరారు.

# ఐప్యాక్, రామ్ ఇన్ఫో సంస్థల ద్వారా సమాచారం సేకరణ

## బూత్‌స్థాయిలో కీలక నేతలను కేసులతో బెదిరించే యత్నాలు: నిమ్మగడ్డ

- **విశ్రాంత పోలీసు అధికారులతో ఎఫ్ఐఆర్‌ల నమోదుపై పరిశీలన చేయిస్తాం**
- **తప్పుడు సమాచారంతో ఫామ్ 7 ఇస్తే చట్టరీత్యా శిక్షార్హులు**

గుంటూరు: బూత్ స్థాయిలో కీలకంగా వ్యవహరించే విపక్ష నేతలను కేసులతో బెదిరించే యత్నాలు జరుగుతున్నాయని విశ్రాంత ఐఏఎస్ అధికారి, సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ (సీఎఫ్‌డీ) ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ అన్నారు. ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని కొందరు సేకరిస్తు న్నారని ఆరోపించారు.గుంటూరులో ఏర్పా టు చేసినఓటర్ల సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.

ఐప్యాక్, రామ్ ఇన్ఫో వంటి సంస్థలు ఓటర్ల సమాచారం సేకరిస్తున్నాయి. రామ్ ఇన్ఫో సంస్థ గతంలో వాణిజ్య పన్నుల విభాగంలో సేవలు అందించింది. ఆ తర్వాత సంస్థ యాజమాన్యం చేతులు మారింది. అప్పటి నుంచి దాని పనితీరుపై ఆరోపణలు వస్తున్నాయి. సామాజికంగా ప్రభావితం చేయగలవారిని ఐప్యాక్, రామ్ ఇన్ఫో వంటి సంస్థలు గుర్తిస్తున్నాయి. ప్రభావితం చేసేవాళ్లను సామ, దాన, భేద, దండో పాయాలతో లొంగదీసుకుంటున్నారు. ఇటీ వల ఎఫ్ఐఆర్‌లు అత్యధికంగా నమోదవు తున్నాయి. ఎఫ్ఐఆర్‌లను బెదిరింపు అస్త్రం గా వాడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌ల నమోదుపై ఓ కమిటీ వేయాలని సీఎఫ్‌డీ భావిస్తోంది. విశ్రాంత పోలీసు అధికారులతో ఎఫ్ఐఆర్‌ల నమోదుపై పరి శీలనచేయించే ఆలోచనఉంది.కమిటీ విచా రణలో తేలిన వాస్తవాలను మానవహక్కుల కమిషన్(హెచ్చార్సీ) ముందు ఉంచుతాం. బూత్‌స్థాయిలో కీలకంగా వ్యవహరించే విపక్షాల నాయకులను కేసులతో బెదిరించే యత్నాలు జరుగుతున్నాయని తెలు స్తోంది.



అక్రమంగా కేసులు బనాయించే హక్కు పోలీసులకు లేదు. అలా చేస్తే ప్రజల హక్కులను హరించడమే అవుతుంది. రాష్ట్ర పోలీసులు విచక్షణతో వ్యవహరిస్తారని నమ్ముతున్నాం.

అక్రమ కేసుల నమోదు మా దృష్టికి వస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోవాలని సీఎఫ్‌డీ కోరుతోంది. విపక్షాలపై ఎక్కువ కేసులు పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విశ్రాంత జడ్జిలతో కమిటీ వేసి అక్రమ కేసులపై అధ్యయనం చేయాలి. ఓటు హక్కు నమోదు చేయించుకోవడానికి నాకే మూడేళ్లు పట్టింది. స్థానికంగా నివాసం ఉండటం లేదనే కారణంతో ఓటు హక్కు కష్టమవుతోంది. పాత ఓటును సరెండర్ చేసి కొత్త ఓటును సులభంగా పొందవచ్చు. ఎన్నారైలు కూడా ఆధార్ కార్డు తీసుకుంటే ఓటు పొందవచ్చు. ఫామ్ 7 ద్వారా గరిష్టంగా ఐదుగురిపై ఫిర్యాదు చేయవచ్చు. తప్పుడు సమాచారం, దుర్బుద్ధితో ఫామ్ 7 దరఖాస్తు చేస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారని నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ తెలిపారు.

# జగనన్న విద్యాకానుక కిట్స్‌లో అవినీతి: నాదెండ్ల

విజయవాడ: ఏపీలో జగనన్న విద్యా కానుకలో భారీ స్కామ్ జరిగిందని జన సేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. జగనన్న విద్యా కానుక లో రూ.120కోట్ల డబ్బును దారి మళ్లిం చారని ఆరోపించారు. అదే విధంగా నిధులను మళ్లించి నాడు-నేడు పేరిట ప్రజల్ని మభ్య పెడుతున్నారని ధ్వజమె త్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఇచ్చే వస్తువుల నాణ్యత సరిగా లేదని, అందులో కుంభకోణం జరిగిందన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో మనోహర్ మాట్లాడారు. "గత ఏడాది రూ.1050 కోట్లతో విద్యార్థుల కు బ్యాగులు,షూస్ కొనుగోలు చేశారు. 42లక్షల మంది పేద విద్యార్థుల కోసం కొనుగోలు ఆర్డర్లు ఇచ్చారు. ఈ పథకం కింద మూడేళ్లలో సామగ్రికి రూ.2400 కోట్లు ఖర్చు చేశారు. టెండర్ ప్రక్రియ లో ఐదు కంపెనీలు సిండికేట్‌గా ఏర్ప



డ్డాయి. నిధులు దారి మళ్లినట్లు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో తేలింది. విద్యార్థుల సామగ్రి కొనుగోలు లో భారీ కుంభకోణం జరిగిందని నాదెండ్ల ఆరోపించారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో అవినీతిని ఆధారాల తో నిరూపిస్తున్నాం. ఆధారాల్లేకుండా ఆరోపణలు చేయం. అవినీతిపై విచా రణ జరిపి సీఎం జగన్ చర్యలు తీసు కోవాలి. టోఫెల్,పాలవెల్లువ పథకంలో అవినీతిని జనసేన బయటపెట్టింది. విద్యాశాఖలో జరిగిన అవినీతిని బయట కు తెస్తున్నాం. జగనన్న విద్యాకానుక పేరుతో ప్రవేశపెట్టిన కిట్స్‌లోనూ అవి నీతి జరిగింది. ఢిల్లీలో ఐదు కంపెనీలపై ఈడీ దాడులు చేసింది. ఆ కంపెనీలే విద్యా కానుక కిట్లు సరఫరా చేస్తున్నాయి. టెండర్లు ఆ ఐదు కంపెనీ లకే ఎందుకిచ్చారు? ఆ ఐదు సంస్థలు ఒక సిండికేట్‌గా ఏర్పడి పిల్లలకు నాసిరకం వస్తువులు సరఫరా చేస్తున్నా యి. గ్లోబల్ విద్యార్థులను తయారు చేస్తామని మోసం చేశారు. నాడు-నేడులో రూ.16వేల కోట్లు ఖర్చు చేశా మంటున్నారు.రూ.6వేల కోట్లు గ్రాంట్లు వస్తే రూ.3,550 కోట్లే ఖర్చు చేశారు. మిగిలిన డబ్బును దారి మళ్లించారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఖర్చు చేయలేదు. వంటశాలలు, ప్రహరీ గోడలు నిర్మించకుండా దగా చేశారు. నిధుల మళ్లింపుపై కేంద్రం వెంటనే స్పందించాలని మనోహర్ కోరారు.

# మాదిగ ఆత్మీయ సమ్మేళనం పేరుతో మరోసారి మోసం: జవహర్

అమరావతి: మాదిగ ఆత్మీయ సమ్మే ళనం పేరుతో సీఎం జగన్ మరోసారి మాదిగలను మోసగిస్తున్నారని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్ విమర్శలు గుప్పిం చారు. మంగళవారం మీడియాతో మాట్లాడు తూ.. వైసీ పీలోని మాదిగ ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రయోజనం చూసుకుంటున్నారే తప్ప మాదిగలకు చేసిందేమీ లేదన్నారు. మాదిగ కార్పోరేషన్‌కు ఒక్క రూపాయి నిధు లు కూడా కేటాయించలేదని మండి పడ్డారు. లిడ్ క్యాప్ అడ్రస్ లేకుండా చేశారన్నారు. భూమి కొనుగోలు పథకం అటకెక్కించారని.. ముందడుగు పథకం ఊసే లేదన్నారు. సంక్షేమశాఖ జగన్ నిర్లక్ష్యానికి బలైందన్నారు. చంద్రబాబు ఇచ్చిన డప్పు, చెప్పు, చర్మకార ఫించన్‌లు తప్ప అదనంగా ఏ ఒక్కరికి ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం లో మాదిగలను పూర్తిగా గాలికి వదిలేశార న్నారు. మాదిగలకు చంద్రబాబు పాలన లోనే



మేలు జరిగిందని చెప్పుకొచ్చారు. జగ్జీవన్ జ్యోతిని కొండకెక్కించారన్నారు. మలుపు పథకం మరిచిపోయారని.. మాదిగలెప్పుడు ఇంత దయనీయ పరిస్థితి చూడలేదన్నారు. మాదిగలకు జగన్ ఏమి చేస్తూన్నాడో చెప్పి సదస్సులు పెట్టాలని జవహర్ డిమాండ్ చేశారు.

# తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత సంచారం

- **అధికారులకు సమాచారం అందించిన భక్తులు**
- **నడక మార్గంలో భక్తులను గుంపులుగా పంపిస్తున్న సిబ్బంది**

తిరుమల: తిరుమలలో మరోమారు చిరుత కలకలం రేగింది.శ్రీవారి మెట్టు మార్గంలో చిరుత సంచరించడమే దీని కి కారణం.నడక దారిన వెళుతున్న కొంతమంది భక్తులు మంగళవారం చిరుతను చూసినట్లు సమాచారం. ఈ విషయాన్ని వెంటనే అధికారులకు చేర వేయగా.. అధికారులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు. మెట్ల మార్గంలో నడిచి వెళ్లే భక్తులను గుంపులుగా అనుమతిం చాలని నిర్ణయించారు.
ఒంటరిగా వెళ్లే భక్తులపై చిరుత దాడి చేసే అవకాశం ఉండడంతో సెక్యూరిటీసిబ్బంది వాటర్ హౌస్‌వద్ద భక్తులను ఆపేసి, గుంపులు గుంపులుగా వెళ్లేందుకు అనుమతిస్తు న్నారు. మెట్లదారి పక్కనే ఉన్న రోడ్డుపై చిరుత కనిపించిందని పులివెందులకు చెందిన భక్తులుచెప్పారు.వేగంగా రోడ్డు దాటుతున్న చిరుతను చూశామని వివ రించారు. దీంతో వెంటనే ఫోన్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం అధికా రులకు సమాచారం అందించామని తెలిపారు.

# వివేకా హత్య కేసులో కీలక పరిణామం

**తనను నిందితుడిగా తొలగించాలని సీబీఐ కోర్టులో దస్తగిరి పిటిషన్**

**దస్తగిరి పిటిషన్‌పై నేడు విచారణ**

హైదరాబాద్: మాజీ ఎంపీ వైఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన వివేకా మాజీ డ్రైవర్ దస్తగిరి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖ లు చేశాడు. వివేకా హత్య కేసులో తనను నిందితుడిగా తొలగించాలని విజ్ఞప్తి చేశాడు. కేవలం సాక్షిగా మాత్రమే పరిగణించాలని కోరాడు. గతంలో సీబీఐ చార్జిషీట్‌లో తనను సాక్షిగా చేర్చిందని దస్తగిరి వివరించాడు. దస్తగిరి పిటిషన్‌ను నాంపల్లి సీబీఐ కోర్టు బుధవారం విచారించనుంది. వివేకా హత్య కేసులో దస్తగిరి ఏ-4గా ఉన్నాడు. అయితే అప్రూవర్‌గా మారిన అనంతరం అతడికి బెయిల్ లభించింది. కాగా దస్తగిరి పిటిషన్‌పై ఈ కేసులో ఇతర నిందితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.


సర్కారియా కమీషన్



రాజ్యాంగం అందించిన హక్కుల పరిరక్షణతో రాష్ట్రాలను బలోపేతం చేయడానికి సర్కారియా కమీషన్ నివేదిక ఆమోదింపచేయడంలో కీలకపాత్ర పోషించారు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్థన్

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ

దళితులకు ప్రోత్సాహం
పట్టు సాగులో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే రాయితీ 75% నుంచి 95% పెంచారు మన చంద్రన్న
- టి.డి. జనార్థన్



# వియ్ హేట్ జగన్ అని.. దళితులు నినదిస్తున్నారు: వర్ల

- సామాజిక సాధికార బస్సుయాత్ర దళితవాడల్లో చేసే దమ్ముందా జగన్?
- దళిత న్యాయవాది విజయ్ కుమార్‌కు న్యాయం చేయాలి
- డాక్టర్ సుధాకర్ ని చంపినప్పుడే దళితుల్లో జగన్ జీరో అయ్యారు
- దళిత ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు వైసీపీలో గౌరవం లేదు



అమరావతి: వై ఏపీ నీడ్స్ జగన్ అని వైసీపీ నాయకులు అంటుంటే.. ఏపీ దళితులు మాత్రం వియ్ హేట్ జగన్ అని నినదిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ దళితులకు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అన్యా యంపై ధ్వజమెత్తారు. నంద్యాలజిల్లా, కొలిమి గుండ్లలో దళిత న్యాయవాది మంద విజయ్‌కుమార్, ఆయన తల్లిపై వైసీపీ గూండాలు, రౌడీలు చేసిన దాడి ని రామయ్య తీవ్రంగా ఖండించారు. దళితులు నా మేన మామలు అంటున్న జగన్ దళితులపై గత నాలుగున్న రేళ్లుగా జరుగుతున్న అఘాయిత్యాల్లో ఒక్క ఘటనపై కూడా స్పందించకపోవడం దుర్మార్గం. జగన్మోహన్ రెడ్డి కపటప్రేమ చూపుతున్నారని దళితులందరికీ అర్థమైం ది. జగన్‌ను దళితులంతా అసహ్యించుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దళితులు ఎలా కోరుకుంటారో జగన్మోహన్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. తమ ఓట్లతో సీఎం అయ్యాక తమపై యథేచ్ఛగా దాడులు జరుగుతున్నా పట్టనట్టు జగన్ వ్యవహరిస్తున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి దళితుల్లో స్థానం లేదని, దళితులు తమతో ఉన్నారని పగటి కలలు కనడం హాస్యాస్పదమేనని వర్ల అన్నారు.

**దళితవాడల్లో బస్సుయాత్ర చేయగలరా..**

వైసీపీ చేస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్ర దళితవాడల్లో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో మాత్రమే చేస్తున్నారని వర్ల అన్నారు. దళితులకు తామేమి చేశామో చెప్పే దమ్ములేకే దళితులకు ముఖం చూపించలేక మంత్రులు తప్పించుకుని బస్సుల్లో తిరుగుతున్నారని స్పష్టం చేశారు. దళితులకు వైసీపీ ప్రభుత్వం న్యాయం చేస్తే దళితవాడల్లో బస్సుయాత్ర చేయాలని వర్ల సవాల్ విసిరారు. దళితవాడల్లో బస్సుయాత్ర చేస్తే వైసీపీ మంత్రులను దళితులు తరిమికొట్టడం ఖాయం అన్నారు.

**వైసీపీలో ఉపముఖ్యమంత్రికి విలువ ఉందా..**

వైసీపీ ప్రభుత్వంలో దళిత ఉపముఖ్యమంత్రికి, మంత్రులకు గౌరవం ఉందా అని రామయ్య నిలదీశారు. రెడ్డి సామాజికవర్గానికి చెందిన మంత్రులు కుర్చీల్లో కూర్చుంటే దళిత ఉపముఖ్యమంత్రి మాత్రం చేతులు కట్టుకుని నిలబడాల్సిన దుస్థితి, కుల దురహంకారం వైసీపీలో ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుర్చీలో కూర్చుని దళిత మంత్రి విశ్వరూప్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉపముఖ్యమంత్రి సైతం దళితుల ఆత్మగౌరవాన్ని జగన్ కాళ్ల వద్ద తాకట్టు పెట్టి అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**డాక్టర్ సుధాకర్‌ని చంపినప్పుడే దళితుల్లో జగన్ జీరో అయ్యారు**

మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధిం చి చంపినప్పుడే దళితుల్లో జగన్మోహన్‌రెడ్డి జీరోఅయ్యా డని వర్ల రామయ్య గుర్తు చేశారు. ఆ తర్వాత దళిత మహిళపై పోలీస్ స్టేషన్ వెనుక 3రోజులు అత్యాచారం చేసి స్టేషన్ ముందు పడేసిన ఘటన, ఇసుక అక్రమ రవాణాపై నిలదీసిన వరప్రసాద్‌కు పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేయించిన ఘటన, చీరాలలో కిరణ్‌ను కొట్టిచంపిన ఘటన,కల్తీమద్యంపై నిలదీసిన ఓం ప్రతా ప్‌ను చంపేసిన ఘటన, దళిత డ్రైవర్ సుబ్రహ్మ ణ్యంను చంపేసి డోర్ డెలివరీ చేసిన ఘటనలతో దళి తులంతా జగన్మోహన్‌రెడ్డిని ఛీ కొడుతున్నారని అన్నారు. దళిత రైతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి,చేతులకు బేడీ లు వేసి దళితులను జగన్ అవమానించారని తెలిపారు. దళితులను హింసించిన కేసుల్లో ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క కేసులో అయినా చార్జిషీటు వేశారా అని జగన్‌ను నిలదీశారు.దళితులను చంపుతున్నందుకు జగన్మోహన్ రెడ్డి మరోసారి కావాలి అని దళితులు ఎవరైనా కోరుకుంటారా అని వర్ల ప్రశ్నించారు.

**దళితులకు చంద్రబాబు ఏం చేశారో జూపూడి చెబుతాడు**

దళితులకు గత ప్రభుత్వంలో చంద్రబాబు ఏం చేశారో తన చంకలో ఉన్న జూపూడి ప్రభాకర్ ని జగన్ అడిగితే పూర్తి వివరాలు చెబుతాడని వర్ల అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్ని వేల మందికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారు? ఎన్ని ఇన్నోవాలు ఇచ్చారు? భూమి కొనుగోలు పథకం ద్వారా ఎన్ని ఎకరాలు దళితులకు ఇచ్చారు? అనే అంశాలను జూపూడిని అడిగి జగన్మోహన్‌రెడ్డి తెలుసు కోవాలన్నారు. అలాగే వైసీపీ పాలనలో దళితులకు ఏం చేశారో కూడా జూపూడిని అడిగితే ఏమీ చేయలేదని కూడా చెబుతాడన్నారు. వైసీపీ పాలనలో మాదిగ, మాల, రెల్లి కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడంతో పాటు ఎస్సీ సబ్ ప్లాన్ నినధులు రూ. 33వేల కోట్లు దారిమళ్ళించారని విమర్శించారు. అంబేద్కర్ విదేశీవిద్య పథకంలో అంబేద్కర్ పేరు తీసేసి జగనన్న అనే పేరు పెట్టుకుని దళితులను జగన్ అవమానించారని తెలిపారు. జగన్ పాలనలో దళితుల నుండి 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములను వైసీపీ వాళ్లు లాక్కున్నారని తెలిపారు. ఈ ఘటనలపై విచారణ చేసే దమ్ము నీకు ఉందా? అని జగన్ ను వర్ల సూటిగా ప్రశ్నించారు. భూమి కొనుగోలు పథకంలో జూపూడి విచారణ ఎదుర్కొంటున్నారని, టీడీపీ అధికారంలోకి వచ్చాక జూపూడిని జైలుకు పంపడం తప్పదన్నారు.

**వైసీపీ పాంప్లెట్ కలర్ ఫుల్, సబ్జెక్ట్ నిల్..**

వై ఏపీ నీడ్స్ జగన్ పేరుతో రూ. 40కోట్లు ఖర్చుపెట్టి జగన్మోహన్ రెడ్డి రంగురంగుల పాంప్లెట్లు వేశారని వర్ల అన్నారు. ఈ పాంప్లెట్లలో దళితులకు ఏం చేశారో చెప్పే సబ్జెక్ట్ మాత్రం ఏమీ లేదని ఎద్దేవా చేశారు? దళితులకు జరిగిన అన్యాయం, వాటిపై తీసుకున్న చర్యలకు సంబంధించి ఒక్క అంశం కూడా పాంప్లెట్‌లో పేర్కొనకపోవడం డొల్లతనానికి నిదర్శన మని విమర్శించారు. దళితులకు సంబంధించిన సంక్షేమ పథకాల రద్దుకు సంబంధించిన అంశాలేవీ పాంప్లెట్ లో ఎందుకు పేర్కొనలేదో ఏపీ దళితులకు సమాధానం చెప్పే దమ్ముందా అని జగన్‌కు వర్ల సవాల్ విసిరారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్సీ భూమిరెడ్డి



అమరావతి: న్యాయవాదుల సమస్య లు పరిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని మేజిస్ట్రేట్, జిల్లా కోర్టులు గత నెల రోజుల నుంచి పనిచేయడంలేదని మం గళవారం ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. హైకోర్టు మినహా మిగతా అన్ని కోర్టుల్లోని న్యాయవాదులు సమ్మె చేస్తున్నారు. గతంలో కక్షిదారులకు సంబంధించిన పిటిషన్లపై ఒక్క రూపాయి న్యాయవాదుల సంక్షేమ స్టాంపును అంటించేవారు. ఇటీవల దీనిని 20 రూపాయలకు పెంచారు. ఇది న్యాయవాదులకు, అటు కక్షిదారులకు సమస్యగా మారింది. దీనిని అమలు చేయబోమంటూ గత నెల రోజులుగా వేలాది మంది న్యాయ వాదులు విధులను బహిష్కరించి సమ్మెచేస్తున్నారు. దీనితో లక్షలాదిమంది కక్షి దారులు, అలాగే న్యాయవాదులు ఇబ్బంది. పడుతున్నారు. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందో లేదో తెలియదు. మీ కేసులన్నీ హైకోర్టు, సుప్రీంకోర్టులలో ఉన్నందున కింది కోర్టు వ్యవహారాల పై మీరు దృష్టి సారించినట్లు లేదు. ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించి, న్యాయవాదుల న్యాయమైన డిమాండ్ ను తక్షణమే పరిష్కరించి, కోర్టులు మామూలుగా నడిచేటట్లు చర్యలు తీసుకోవాలి. మీరు రాష్ట్రంలో కొట్లాది రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇంత చిన్న మొత్తం తమరికి ఒక లెక్క కాదు. దీని రద్దు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉన్నదని భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## రైతుల పట్ల జగన్ ప్రభుత్వం వివక్ష: రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం: రైతుల పట్ల జగన్ ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని తెలుగుదేశం పార్టీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు విమర్శించా రు. మంగళవారం శ్రీకాకుళంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడు తూ... రైతులు పంటలు ఎండి కన్నీరు కారు స్తున్నా ఈ ప్రభుత్వంలో చలనం రావడం లేద న్నారు. ప్రభుత్వం నుంచి ఒక్కరూ కూడా రైతు సమస్యలపై స్పందించడం లేదు. వర్షపాతం తక్కువ ఉంటుందని ముందునుంచి వాతావర ణశాఖ హెచ్చరిస్తూ వచ్చినా ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోలేదు. టీడీపీ హయాంలో పంట నష్ట పోకుండా రైన్‌గన్స్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేశాం. ప్రస్తుతం జగన్ ప్రభుత్వం కరువు మం డలాలను కూడా ప్రకటించలేదు. రైతును దగా చేస్తున్నారు తప్ప.. ఆదుకోవడం లేదు. పంట ఎండి నాశనమై పోతున్నా పట్టించుకోవడం లేదు. రాష్ట్రమంతా తీవ్రదుర్భిక్షం ఉన్నా కేవలం 103మండలాలు మాత్రమేకరువు మండలాలు గా ప్రకటించారు.పంటలు ఎండిపోతుంటే ఇరి గేషన్, వ్యవసాయ మినిష్టర్లు ఏం చేస్తున్నారు. ఇరిగేషన్ మినిష్టర్.. రైతులపాలిట ఇరిటేషన్ మినిష్టర్‌గా మారారు. ఒక్క ప్రాజెక్ట్, ఒక్క కాలువ కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదు. కాలువల్లో పిడికెడు మట్టి కూడా పూడిక తీయ లేదని రామ్మోహన్‌నాయుడు విమర్శించారు.

**వైసీపీ నేతలకు యాత్రలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు**

టీడీపీని, చంద్రబాబుని తిట్టడం తప్ప.. మంత్రులు ప్రజల గురించి ఆలోచించడం లేదు. వైసీపీ నేతలు బస్సు యాత్ర ఏందుకు చేస్తున్నారు.యాత్రల్లో కనీసం రైతులు గురించి మాట్లాడటం లేదు. ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద పట్టడం లేదు. జెండ పట్టుకుని వెళ్తే చెప్పుతో కొట్టే పరిస్థితి ఉండ టంతో అధికారులను ముందు పెట్టుకుని వెళు తున్నారు. శ్రీకాకుళం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి. సీఎం జగన్ ఈనెల 23వ తేదీన జిల్లాకు వస్తున్నారు.. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాకే ఇక్కడ అడుగుపెట్టాలి. ఇద్దరు మంత్రులు జిల్లాలో ఉన్నా కనీసం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి. టీడీపీ అధినేత చంద్రబాబుపై కేసులు ఏ విధంగా పెట్టించాలనే ఆలోచిస్తున్నారు తప్ప ప్రజలకు న్యాయం చేయడం లేదు. నేటికి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ ఆధారాలు చూపించలేకపోతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు.

### ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

## నేడు, రేపు రాష్ట్రంలో వర్షాలు

విశాఖపట్నం: అండమాన్ పరిసర ప్రాంతాలను అనుకొని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర వాయువ్య దిశగా పయనించి బుధవారానికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. ఇది క్రమంగా బలపడి 16వ తేదీ నాటికి వాయువ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించిన తర్వాత తీవ్రవాయుగుం డంగా మారుతుంది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తుంది. దీని ప్రభావం వల్ల తమిళనాడులో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు చోట్ల అతి భారీవర్షాలు పడే అవకా శం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం దక్షిణ కోస్తా జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. బుధ, గురువారాల్లో కోస్తా అంతటా వర్షాలు పడే అవకాశం ఉంది. 17వ తేదీన ఉత్తర కోస్తా, ఒడిశాలో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.

## బిల్లుల చెల్లింపులో ఇదేం పక్షపాతం

### జగన్ ప్రభుత్వ తీరుపై కాంట్రాక్టర్ల సంఘం ఆందోళన

విజయవాడ: బిల్లుల చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై కాంట్రాక్టర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఒక ప్రాంతానికి చెందిన వారికే బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ప్రభుత్వ పక్షపాత వైఖరిని వెల్లడిస్తోందని పేర్కొంది. ప్రభుత్వ తీరుకు నిరసనగా విజయవాడలో మంగళవారం బిల్డర్స్ అసోసియేషన్ భేటీ అయింది. పులివెందుల, డోన్ నియోజకవర్గాలకు చెందిన వారే కాంట్రాక్టర్లా అంటూ ఈ సమావేశంలో నిరసన గళం వినిపించారు. కాంట్రాక్టర్లు అప్పులపాలై రాష్ట్రం విడిచి వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించాలంటూ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చింది. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించింది. కాంట్రాక్టర్లకు చెల్లింపుల్లో ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కిందని ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రం వ్యాప్తంగా కాంట్రాక్టర్లు ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పలువురు పేర్కొన్నారు. కోట్ల పెట్టుబడులు పెట్టినా పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రతి కాంట్రాక్టర్ చే బదుళ్లు చేసి అప్పులు చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర(సీఆర్ఐఎఫ్) పనుల బిల్లులు కూడా చెల్లించట్లేదని వాపోయారు. చెల్లింపులు లేక కాంట్రాక్టు వ్యవస్థ కుప్పకూలిందన్నారు. అధికారంలో ఉన్నవారికి పక్షపాతం తగదని హితవు పలికారు.

# తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే కుట్రలు

## దొంగఓట్ల నమోదులో కథ... స్క్రీన్ ప్లే.. డైరెక్షన్ అంతా జగన్ రెడ్డిదే: విజయ్‌కుమార్

- వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి
- ఐప్యాక్ ద్వారా ఓటర్ల జాబితాలో ఇష్టానుసారం జగన్ మార్పులు
- ఐప్యాక్ సిబ్బంది చెప్పుచేతల్లో ప్రభుత్వ యంత్రాంగం, వాలంటీర్ వ్యవస్థ
- యుద్ధప్రాతిపదికన దొంగ ఓట్ల తొలగింపుపై రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టిపెట్టాలి
- తుదిఓటర్ల జాబితా విడుదలయ్యే నాటికి రాష్ట్రంలో ఒక్క దొంగ ఓటు కూడా లేకుండా చూడాలి

అమరావతి:రాష్ట్రంలో మరోనాలుగైదు నెలల్లో ఎన్నికలు రానున్న తరుణంలో దొంగఓట్లు అటు ప్రజల్ని, ఇటు రాజకీయపార్టీలను కలవరపెడుతున్నాయని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. దొంగ ఓట్ల నమోదు కుట్రలు మొత్తం తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే జరుగుతున్నాయన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో ఉన్న దొంగఓట్లలో 20శాతం ఓట్లను సరిచేశామని ఎన్నికల కమిషన్ ప్రకటించిందన్నారు. మరిమిగిలిన వాటి సంగతేమిటన్నదే ఇప్పుడు భేతాళప్రశ్నగా మారింది. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 10మంది, అంత కంటే ఎక్కువ కుటుంబ సభ్యులున్న ఇళ్ల సంఖ్య 1,57,939 ఉంటే, వాటిలో 24,61,676 మంది ఓటర్లు ఉన్నట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనే చెప్పింది. వాటిలో 2,51,767 మంది ఓటర్లు సున్నా ఇంటినంబర్లతో ఉండగా, మరికొన్ని ఇంటి నంబర్లు తప్పుగా ఉండటం.. మరికొన్ని అర్థంకాని విధంగా ఉన్నాయి. 1,57,939 ఇళ్లలో కేవలం 20శాతం సరిచేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చెబుతున్నారు. మరి మిగిలిన వాటి సంగతేమిటని విజయ్‌కుమార్ ప్రశ్నించారు.

ప్రతిరోజూ రాష్ట్రంలో దొంగఓట్లు నమోదు కావడం.. అధికారులు సస్పెండ్ అవడం నిత్యకృత్యంగా మారింది. ఇంత పెద్ద సంఖ్యలో దొంగఓట్ల నమోదుకు గల కారణాలు ఏమిటా అని ఆలోచిస్తే... విస్తుగొలిపే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.దొంగ ఓట్లు నమోదు వెనుక కొంతమంది వ్యక్తులు ఉన్నారు. ప్రభుత్వ డేటా ఆ వ్యక్తులకు చేరుతోంది.. ఒక్క మాటలో చెప్పాలంటే దొంగ ఓట్ల బాగోతంలో కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ మొత్తం జగన్మోహన్‌రెడ్డిదే. ప్రభుత్వం, రాజకీయపార్టీ, ఎన్నికల కన్సల్టింగ్ సంస్థ కలిసి చేస్తున్న నిర్వాకాల ఫలితమే యథేచ్ఛగా జరుగుతున్న దొంగఓట్ల నమోదు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా దొంగ ఓట్ల నమోదు అనేది జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే జరుగుతోందని విజయ్ కుమార్ విమర్శించారు.

### దొంగఓట్ల పాపంలో వాలంటీర్లదే కీలకపాత్ర

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే 2019, జూన్ 22న ప్రత్యేకంగా జీవో ఇచ్చి మరీ (జీవో ఎంఎస్-104) వాలంటీర్లను నియమించాడు. పంచాయతీరాజ్.. గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖల్ని నామమాత్రం చేస్తూ, 2.60 లక్షల పైచిలుకు వాలంటీర్లను జగన్ సర్కార్ నియమించింది. వాలంటీర్లు అందరూ మనవాళ్లే (వైసీపీ వారే) అని స్వయంగా మంత్రులే పలు సందర్భాల్లో చెప్పారు. వాలంటీర్ వ్యవస్థ పర్యవేక్షణ బాధ్యతలను ఒక ప్రైవేటు సంస్థకు అప్పగిస్తూ అదే ఏడాది డిసెంబర్ 23న ఏపీటీఎస్ (ఆంధ్రప్రదేశ్ టెక్నలాజికల్ సర్వీసెస్) నిర్ణయం తీసుకుంది. అసలు వాలంటీర్లు ఏ డిపార్ట్మెంట్ కిందకు వస్తారో కూడా అప్పటికి నిర్ణయం కాకుండానే వాళ్ళ పర్యవేక్షణ బాధ్యతలను 'మూడు సంస్థల ప్రైవేటు కన్సార్షియం' కు అప్పగిస్తూ ఏపీటీఎస్ కాంట్రాక్ట్ లెటర్ ఇచ్చేసింది. గ్రామ, వార్డు వాలంటీర్... సచివాలయ వ్యవస్థల పర్యవేక్షణను ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ (ఎఫ్ఓఏ – మూడుసంస్థల ప్రైవేట్ కన్సార్టియం) పరిధిలోకి ప్రభుత్వం చేర్చింది. ఎఫ్ఓఏ అంటే రామ్ ఇన్ఫో, ఉపాధి టెక్నో సర్వీసెస్ లిమిటెడ్, మ్యాక్స్ ఇన్ఫో డిటెక్టివ్ సర్వీసెస్ సంస్థ కలయిక. ఒక డిటెక్టివ్ సంస్థ ఎఫ్ఓఏలోకి ఎందుకొచ్చిందనేది నేటికీ సందేహమే. ఎఫ్ఓఏని నడిపే రామ్ ఇన్ఫో సంస్థకు అనుబంధంగా మండల, గ్రామ అధికారులు కలిసి పనిచేయాలని నేరుగా జిల్లా జాయింట్ కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులివ్వలేదు. రామ్ ఇన్ఫో సంస్థకు చెందిన ఉద్యోగులంతా గతంలో ఐప్యాక్ లో పనిచేసినవారేనని చెప్పడానికి కూడా అనేక ఆధారాలున్నాయి. దీనికి సంబంధించిన వివరాలను ఐప్యాక్ లింక్డ్ ఇన్ సమాచారంతో తెలుగుదేశం గతంలోనే ప్రజల ముందు ఉంచింది. ఆ విధంగా ఒక ప్రైవేట్ సంస్థను నేరుగా ప్రభుత్వ యంత్రాంగం కార్యకలాపాల్లో జోక్యం చేసుకునేలా చేశారు. రామ్ ఇన్ఫో అనే సంస్థ కేవలం ముసుగు సంస్థ మాత్రమే.. దాని వెనకుండి నడిపించేది రాజకీయ కన్సల్టింగ్ సంస్థ అయిన ఐప్యాక్ సంస్థ. అంటే ఎఫ్ఓఏ పేరుతో ఐప్యాక్ సంస్థ కార్యకలాపాల కోసం రాష్ట్రప్రభుత్వమే సంవత్సరానికి రూ.68 కోట్లు చెల్లిస్తోంది. ఈ విధంగా ఐప్యాక్ పరిధిలో వాలంటీర్లు పనిచేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ సమయంలో... ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, ఐప్యాక్ సిబ్బందికి అందించారు. రామ్ ఇన్ఫో వెబ్‌సైట్ లోని సమాచారం ప్రకారం ప్రభుత్వం నేరుగా 1061 మంది ఐప్యాక్ సిబ్బందిని ప్రభుత్వ కార్యక్రమాల్లో జోక్యం చేసుకునేలా చేసింది. ఇదంతా రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందే. ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వం ద్వారా జరిగే సమాచార



సేకరణ ప్రక్రియలో నేరుగా పాల్గొనేలా ఉత్తర్వులివ్వడం.. సివిల్ సర్వెంట్స్ అయిన ఐఏఎస్ అధికారులు ఇంత జరుగుతున్నా చూస్తూ ఊరుకోవడం విచారకరమని విజయ్ కుమార్ విమర్శించారు.

### ఓట్ల నమోదు, తొలగింపు, దొంగఓట్లపై ఐప్యాక్ సంస్థ దృష్టి పెట్టింది

ఐప్యాక్ ఇచ్చిన ఫార్మాట్ ప్రకారం, వాలంటీర్ల ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరించే పనిని జగన్ ప్రభుత్వం నిర్విఘ్నంగా అమలుచేసింది. ఆధార్ కార్డ్ ను ఓటర్ కార్డుకి అనుసంధానించే పనిని చేస్తున్నట్టు.. ఆధార్ కార్డ్ సీడింగ్ తప్పని సరి అంటూ ప్రజలకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని వాలంటీర్ల ముసుగు లో ఐప్యాక్ సేకరించింది. ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) సంస్థ తయారుచేసిన ఒక ప్రొఫైలింగ్ యాప్ టూల్ సాయంతో ఓటర్లను ప్రభావితం చేయడం మొదలెట్టారు. సచివాలయానికి వచ్చి ఆధార్ కార్డుని ఓటర్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని ప్రభుత్వ సిబ్బందే నేరుగా ప్రజలకు సమాచార మిచ్చారు. దానితో పాటు పౌరుల వ్యక్తిగత వివరాలు (కులం, మతం, జాతి, భాష, ఆస్తి, వాహనాలు, కుటుంబసభ్యులు, ఆదాయ వివరాలు) మొత్తం సేకరించారు. ఈ వివరాలన్నీ నేరుగా ఐప్యాక్ సంస్థ చేతుల్లోకి వెళ్లాయి. ప్రజల సమాచారం మొత్తం గుప్పెట్లో పెట్టుకున్న ఐప్యాక్ సంస్థ సాయంతో జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఓట్ల నమోదు.. ఓట్ల తొలగింపు.. దొంగ ఓట్ల సృష్టిపై దృష్టిపెట్టింది. పౌరుల సమాచారాన్ని సేకరించడం చట్ట విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధమని తెలిసినా కూడా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఐప్యాక్ కు మొత్తం సమాచారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ విధంగా నాలుగేళ్లుగా ప్రభుత్వం ఒక క్రమ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా దొంగఓట్లు నమోదు చేసింది. తిరుపతిలో, విశాఖపట్నం జిల్లాలో వేలసంఖ్యలో దొంగఓట్లు నమోదయ్యాయి. అలానే అనేక నియోజకవర్గాల్లో వేలాదిగా దొంగఓట్లు చేర్పించారని విజయ్ కుమార్ వివరించారు.

### ప్రజల స్వేచ్ఛ, హక్కులు హరించేలా వాలంటీర్లు పనిచేస్తామంటే టీడీపీ సహించదు

ఐప్యాక్ సంస్థ సాయంతో నేరుగా జగన్ సర్కారే దొంగఓట్ల నమోదు అనే బృహత్తర కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. దీనిపై తొలుత కఠినంగా వ్యవహరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం క్రమేణా కాస్త మెత్తబడింది. ఓటర్ జాబితా పరిశీలన సహా, ఎన్నికల విధుల్లో వాలంటీర్ల ప్రమేయం లేకుండా చేస్తామని కూడా ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. 2023, అక్టోబర్‌లో ఇందుకు సంబంధించిన ఆదేశాలు కూడా ఇచ్చింది. జగన్ ను తిరిగి ఎందుకు ఎన్నుకోవాలి అనే అంశంపై వాలంటీర్లు ఇప్పుడు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే అనేక కార్యకలాపాల్లో నిమగ్నమైన వాలంటీర్లు ఇప్పుడు జరుగుతున్న ప్రచారం ద్వారా ప్రజల్ని ప్రభావితం చేయకుండా ఉంటారనుకోవడం అమాయకత్వమే అవుతుంది. తీసేసిన ఓట్ల తాలూకా సమాచారం ఓటర్లకు కూడా చెప్పకుండా రాష్ట్రంలో చాలా నియోజకవర్గా ల్లో నేరుగా వాలంటీర్లు ఓట్లు తొలగిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో.. సంక్షేమ పథకాల చేరవేతకు మాత్రమే వాలంటీర్లు పరిమితమైతే మంచిదే. అలా చేస్తే టీడీపీ కూడా తప్పుపట్టదు. కానీ ఈ విధంగా ఓట్లు తీసేయడం.. ప్రభుత్వ ఆదేశాలతో ప్రజల హక్కులు, స్వేచ్ఛను హరించే చర్యలకు పాల్పడుతుంటే టీడీపీ సహించబోదని విజయ్ కుమార్ హెచ్చరించారు.

### వాలంటీర్లు.. సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి

ఎన్నికలకు ఇంకా నాలుగైదు నెలల సమయమే ఉన్నందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే యుద్ధప్రాతిపదికన దొంగఓట్ల తొలగింపుపై దృష్టిపెట్టాలి. జనవరిలో తుది ఓటర్ల జాబితా విడుదలయ్యే సమయానికి రాష్ట్రంలో ఒక్క దొంగ ఓటు కూడా ఉండటానికి వీల్లేదు. అలానే వాలంటీర్ వ్యవస్థను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి. అసలు ఓటర్ జాబితా చూడటానికి కూడా వారికి అవకాశం ఇవ్వకూడదు. జగన్ ను మరలా ఎందుకు ఎన్నుకోవాలనే కార్యక్రమం లో కూడా వారు పాల్గొనకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బందిని కూడా ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి. తక్షణమే ఉపాధ్యాయులు..ప్రభుత్వ ఉద్యోగుల్ని ఎన్నికల విధుల్లో నియమిం చాలి. ఫామ్ -7 వినియోగం పూర్తిగా ఎన్నికల కమిషన్ పర్యవేక్షణ లోనే జరిగేలా చూడాలి. రాష్ట్రంలోని మొత్తం ఓటర్ల వివరాలతో ఏపీ ఎన్నికల సంఘం తక్షణమే అధికారికంగా వాస్తవాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలి. ఇవేవీ జరగకుండా ఎన్నికలు నిర్వహించడం ముమ్మాటికీ అనైకతికం.. అప్రజాస్వామికం. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓటుహక్కు హరించేలా చేస్తున్న ఏ కార్యక్రమాన్ని టీడీపీ కొనసాగనివ్వదని విజయ్ కుమార్ తేల్చి చెప్పారు.

## న్యాయవాదిపై దాడి అంటే న్యాయంపై దాడి జరిగినట్టే!

**- టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు**

అమరావతి: నంద్యాల జిల్లా, కొలిమిగుండ్లలో దళిత న్యాయవాది మంద విజయ్ కుమార్ పై జరిగిన దాడి న్యాయంపై జరిగిన దాడిగానే జ్యుడీషియల్ వ్యవస్థ భావిస్తోందని టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు, న్యాయమూర్తులు ఈ దాడిని తీవ్రంగా పరిగణించాలని మంగళవారం ఒక ప్రకటనలో పోసాని విజ్ఞప్తి చేశారు.

జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ విధానాలు ఆయన పార్టీ కార్యకర్తలను కూడా అదే బాటలో నడిపిస్తున్నాయనడానికి విజయ్ కుమార్‌పై దాడి నిలువుటద్దంలా నిలుస్తుంది. వైసీపీ కి చెందిన కబ్జాదారులు, గూండాలు, రౌడీలు తమ నిరంకుశ విధానాలను నిలదీసిన వారిపై, అడ్డుకున్నవారిపై దాడులకు తెగబడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి, కొంత మంది ప్రభుత్వ పెద్దలు ఇలాంటివాటిని వెనకుండి, ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదల భూములకు రక్షణ లేకుండా పోయింది. పేదల భూములు కబ్జాకు గురైతే..ఆ కబ్జాదారులపై న్యాయపరమైన పోరాటం చేస్తున్న దళిత న్యాయవాదిపైనా, అడ్డువెళ్లిన ఆయన తల్లిపైనా వైసీపీ సైకోలు దాడి చేయడం హేయమైన చర్య. నిందితులు ఫిర్యాదు చేస్తే బాధితుపైనే కేసులు నమోదు చేయడం పోలీసు వ్యవస్థకు మాయని మచ్చ. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించాయనడానికి నిదర్శనం. గతంలో మూడు రాజధానులకు వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన హైకోర్టు జడ్జిలను సైతం వైసీపీ సోషల్ మీడియా, వైసీపీ కార్యకర్తలు తీవ్రమైన పరుష పదజాలంతో కించపరిచేలా పోస్టులు పెట్టారు. దీనిపై కేసు నమోదు చేసిన సీఐడీ కేసు దర్యాప్తును అంగుళం కూడా ముందుకు తీసుకెళ్లకుండా జగన్మోహన్‌రెడ్డి పాదసేవలో తరిస్తూ స్వామిభక్తిని చాటుతోంది. ప్రభుత్వ దుర్మార్గాలు, వైసీపీ సైకోల ఆగడాలను నిలదీసిన వారిపై మాత్రం సీఐడీ విరుచుకుపడుతోంది. న్యాయవ్యవస్థపై దాడులు చేస్తున్న ఈ దుర్మార్గపు ప్రభుత్వం దళితులు, న్యాయవ్యవస్థ చేతిలో మట్టికరవక తప్పదు. ప్రజాస్వామ్యవాదులంతా దళిత న్యాయవాది విజయ్ కుమార్, ఆయన తల్లిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని, యావత్ న్యాయవ్యవస్థ విజయ్ కుమార్ కు న్యాయం జరిగే వరకు అండగా నిలవాలని పోసాని వెంకటేశ్వర్లు కోరారు.

## వీధి కుక్కల దాడులకు పరిహారం బాధ్యత ప్రభుత్వానిదే


**పంజాబ్-హర్యానా హైకోర్టు తీర్పు**

చండీగఢ్: దేశంలో వీధి కుక్కల బెడద గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల కాలంలో వీధి కుక్కల దాడిలో పలువురు చిన్నారులు బలి కావడం తెలిసిందే. అంతెందుకు, వాగ్ బక్రీ టీ కంపెనీ యజమాని పరాగ్ దేశాయ్ సైతం వీధి కుక్కల దాడి కారణంగా ప్రాణాలు కోల్పోయారు. తాజాగా, కుక్కకాటుకు సంబంధించి పంజాబ్-హర్యానా హైకోర్టు ఆసక్తికర తీర్పు వెలువరించింది. ప్రజలపై వీధి కుక్కల దాడుల నేపథ్యంలో హైకోర్టులో 193పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన పంజాబ్-హర్యానా హైకోర్టు మంగళవారం తీర్పుఇచ్చింది. వీధుల్లో శునకాలు, ఇతర జంతువుల దాడిలో పౌరులు గాయపడితే ప్రభుత్వం తప్పక పరిహారం చెల్లించాలని స్పష్టం చేసింది. ఓవ్యక్తి కుక్కకాటుకు గురైనప్పుడు ఒక్కో పంటి గాటుకు రూ.10వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది. గాయం మరింత తీవ్రమైనది అయితే రూ.20వేల వరకు పరిహారం అందించాలని నిర్దేశించింది. సందర్భాన్ని బట్టి ఈపరిహారాన్ని ప్రభుత్వ విభాగాల నుంచి, ప్రైవేటు వ్యక్తుల నుంచి రాబట్టే అధికారం ప్రభుత్వానికి ఉందని ధర్మాసనం పేర్కొంది. అంతేకాదు, శునకాలు, ఇతర జంతువుల దాడుల్లో చెల్లించాల్సిన పరిహారాన్ని నిర్ణయించేందుకు ఓ కమిటీని ఏర్పాటుచేయాలని పంజాబ్,హర్యానా,చండీగఢ్ పాలకవర్గాలకు సూచన చేసింది.

# జగన్ రెడ్డి ఇసుక దోపిడీపై వాస్తవాలు తొక్కిపెడుతున్నారు!

## గనులశాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే: పట్టాభి

- విషప్రచారం మాని, మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలి
- జేపీ వెంచర్స్ సంస్థ కాలపరిమితి నిజంగా ప్రభుత్వం పొడిగిస్తే, డాక్యుమెంట్లు ఎందుకు బయటపెట్టడం లేదు?
- రాష్ట్రంలో ఇసుకతవ్వకాలు జేపీ వెంచర్స్ సాగిస్తుంటే జీఎస్టీ రిటర్నులు ఎందుకు ఫైల్ చేయడం లేదు?
- అయినా ఆ సంస్థ పేరుతో వే బిల్లులు ఎలా ఇస్తున్నారు?
- రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు జగన్‌రెడ్డి, ఇసుకమాఫియా చేతుల్లోనే
- విచ్చలవిడిగా సాగుతున్న జగన్‌రెడ్డి అండ్ కో ఇసుక దోపిడీ సీఐడీకి కనిపించడం లేదా?




అమరావతి: ఇసుకాసురుడు జగన్‌రెడ్డి ఇసుక మాఫియా సాగిస్తున్న దోపిడీపై... క్షేత్రస్థాయిలో రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై టీడీపీ పోరాటం చేస్తోంటే,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి ఇప్పటికీ వాస్తవాలు దాచి, జయప్రకాశ్ పవర్(జేపీ) వెంచర్స్ సంస్థే ఇసుక తవ్వకాలు జరుపుతోందని చెబుతూ, దోపిడీని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. ప్రధాన ప్రసార మాధ్యమాలన్నీ కూడా పాలకుల ఇసుకదోపిడీని ఎప్పటికప్పుడు ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతున్నాయని, మరోపక్క ముఖ్యమంత్రి కొత్త ఇసుక పాలసీ పేరుతో టెండర్ల నిబంధనలు అన్నీ మార్చేసి తమ్ముడు అనిల్ రెడ్డికి, తన బినామీలకు ఏపీలోని ఇసుక రీచ్ లు గంపగుత్తగా అప్పగించడానికి తెరవెనుక ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మీడియాపై... టీడీపీపై డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని విలేకరుల సాక్షిగా ఆధారాలతో పట్టాభి ఖండించారు.

పైకి జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరు చెబుతూ, యథేచ్ఛగా జిల్లాలవారీగా జగన్‌రెడ్డి కనుసన్నల్లో పని చేస్తున్న వైసీపీ ఇసుక మాఫియా డాన్ల ద్వారానే ప్రభుత్వం ఇసుక తవ్వకాలు సాగిస్తోంది. వాస్తవాలు బయట పెడుతున్న ప్రతిపక్షాలు.. మీడియాపై మంత్రులు.. వెంకటరెడ్డి లాంటి అధికారులు తమ అక్కసు వెళ్లగక్కుతున్నారు. వెంకటరెడ్డి అయితే ఒకడుగు ముందుకేసి, మీడియాపై మండిపడుతూ, ముఖ్యమంత్రిపై అకారణంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎగిరిపడ్డాడు. ఆయన వాదనే నిజమైతే మేము అడిగే ప్రశ్నలకు ఏం సమాధానం చెబుతాడు? నిజంగా జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారి లీజు కాలపరిమితిని జగన్ ప్రభుత్వం పొడిగించి ఉంటే, దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ (అగ్రిమెంట్ కాపీలు,ఇతర వివరాలు)ఎందుకు బయట పెట్టడం లేదో సమాధానం చెప్పకుండా వెంకటరెడ్డి, మరికొందరు అధికారులు జగన్ మెప్పుకోసం మీడియాపై,టీడీపీపై నోరుపారేసుకుంటున్నారు. టెండర్ గడువు ముగిశాక మరలా కాలపరిమితి పెంచడానికి వీల్లేదు. పోనీ పెంచినట్టయితే.. దానికి సంబంధించిన సమాచారం ప్రజల ముందు ఉంచడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? ఇవన్నీ గమనించాకే టీడీపీకి... ప్రజలకు అనుమానాలు ఎక్కువయ్యాయి. గతంలో ప్రభుత్వం జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు ఇచ్చిన ఇసుక తవ్వకాల టెండర్ గడువు 2023, మే నెలతో ముగిసినా, ఆ సంస్థే ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక తవ్వకాలు సాగిస్తోంది..వారికి మరికొంత కాలం ప్రభుత్వం సమయం ఇచ్చిందని చెబుతున్న డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి, ప్రభుత్వ వాదనల్లో నిజం లేదని పట్టాభి స్పష్టం చేశారు.

### జేపీ వెంచర్స్ తవ్వకాలు జరిపితే జీఎస్టీ ఎందుకు చెల్లించటం లేదు..

ఇసుక తవ్వకాలకు సంబంధించి జగన్ రెడ్డి సర్కార్ వాదనే నిజమైతే... ఇప్పటికీ జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థే ఇసుక తవ్వకాలు సాగిస్తున్నట్టయితే,ఆ సంస్థ జీఎస్టీ రిటర్న్లు ఫైల్ చేయాలి. ఆ రిటర్న్లను టీడీపీ పరిశీలిస్తే.. వాస్తవాలు బయటకు వచ్చాయి. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ పేరుతో ఉన్న జీఎస్టీ నంబర్ 37AAACJ6297K1Z0. ఆ నంబర్‌పై జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారు, 2023–24 ఏప్రిల్ వరకు జీఎస్టీ రిటర్న్లు ఫైల్ చేశారు. తరువాత మే, జూన్, జూలై, ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ వరకు జీఎస్టీ రిటర్న్లు ఫైల్ చేయలేదు. వెంకటరెడ్డి చెప్పేదే నిజమైతే, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారికే జగన్ సర్కార్ ఇసుక తవ్వకాల కాలపరిమితి పొడిగిస్తే, రాష్ట్రంలోని అన్ని రీచ్‌లలో ఇసుక తవ్వకాలు ఆ సంస్థే జరుపుతున్నట్టయితే ప్రతి నెలా జీఎస్టీ రిటర్న్లు ఎందుకు ఫైల్ చేయడంలేదో వెంకటరెడ్డి చెప్పాలి.రిటర్న్లు ఫైల్ చేయలేదంటే.. రాష్ట్రంలో ఇసుకతవ్వకాలు జయప్రకాశ్ పవర్ వెంచర్స్ జరపడం లేదని అర్థం. నిజంగా ఆ సంస్థే తవ్వకాలు జరిపితే.. కచ్చితంగా జీఎస్టీ చెల్లింపులు చేయాలి. చేయకుంటే అదో పెద్ద నేరం. ఒక నెల రిటర్న్లు ఫైల్ చేయలేదంటే ఏవో సమస్యలు అనుకోవచ్చు. కానీ 6 నెలలు చేయలేదంటే.. దాని అర్థం ముమ్మాటికీ జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు జరపడం లేదనే. ఆ సంస్థ ఎప్పుడో రాష్ట్రంలో తమ దుకాణం కట్టేసి తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోయింది అనడానికి ఇదే నిదర్శనం. వెంకటరెడ్డి, జగన్‌రెడ్డి సర్కార్..ఆయన మంత్రులు చెబుతున్నదంతా పచ్చి అబద్ధం అనడానికి ఇదే పెద్ద నిదర్శనం.

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరుతో జగన్ ప్రభుత్వమే రాష్ట్రంలో ఇసుకతవ్వకాలు జరుపుతోంది. జీఎస్టీ చెల్లింపులు చేయని జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ పేరుతో వే బిల్లులు ఎలా ఇస్తున్నారో కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ కు.. గత 6 నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక తవ్వ కాలకు ఎలాంటి సంబంధంలేదు.జగన్‌రెడ్డి తన దోపిడీ కోసం ఇప్పటికీ జయప్రకాశ్ పవర్ వెంచర్స్‌ను వాడు కుంటూ, ఆ సంస్థ ముసుగులో తప్పుడు వే బిల్లులు ఇస్తూ, తన ఇసుక మాఫియా సాయంతో విచ్చలవిడిగా రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు.. అమ్మ కాలు సాగిస్తున్నాడు. ఒక రాష్ట్ర ప్రభుత్వమే ఈ విధంగా దొంగ వే బిల్లులతో ఇసుక వ్యాపారం చేయడం దేశంలో మరెక్కడా చూసి ఉండరు. ఇంతకంటే పెద్ద స్కామ్ మరోటి లేదు. ఈ విధంగా అడ్డగోలుగా జరిపే దోపిడీ ఏదీ సీఐడీ విభాగానికి కనిపించదని పట్టాభి విమర్శించారు.

### కేసు నమోదు చేసి విచారించే ధైర్యం సీఐడీ చీఫ్ సంజయ్‌కు ఉందా?


టీడీపీ ప్రభుత్వంలో ఉచితంగా ప్రజలకు ఇసుక ఇవ్వడం మాత్రం పెద్దనేరం. మేం ప్రజల ముందు ఉంచిన ఆధారాలతో జగన్ సర్కార్ ఇసుక దోపిడీపై సీఐడీకి ఫిర్యాదు చేస్తాం. మేమిచ్చిన ఆధారాల ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వెంకటరెడ్డి.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిలను విచారించే ధైర్యం సీఐడీ చీఫ్ సంజయ్ ఉందా? రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక కుంభకోణంలో ఏ–1 జగన్‌రెడ్డి అయితే.. ఏ–2 మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఏ–3 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి. వీళ్లందరిపై కేసులు పెట్టి, వారిని విచారించే ధైర్యం సీఐడీకి ఉందా? పేదలపై భారం పడకూడదని.. ప్రజలు ఇబ్బంది పడకూడదని గతప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఇసుకను ఉచితంగా అందిస్తే, అది నేరమంటున్న సీఐడీకి.. కళ్లముందు విచ్చలవిడిగా సాగుతున్న జగన్ రెడ్డి అండ్ కో ఇసుక దోపిడీ కనిపించడం లేదా? ఇంతపెద్ద కుంభకోణం కళ్లముందు కనిపిస్తుంటే, కొద్ది రోజుల క్రితం వెంకటరెడ్డి మీడియా ముందుకొచ్చి నిస్సిగ్గుగా జయప్రకాశ్ పవర్ వెంచర్స్ పేరేచెప్పాడు. ఇసుక దోపిడీద్వారా ప్రతిసంవత్సరం తాడేపల్లి ప్యాలెస్‌కు రూ.10 వేలకోట్లు చేరుతున్నాయి. ఆ లెక్కన గడచిన 6 నెలలకాలంలో దాదాపు రూ.5వేల కోట్లుచేరాయి.జయప్రకాశ్ పవర్‌వెంచర్స్ పేరుచెబుతూ..జిల్లాల వారీగా చేస్తున్న ఇసుకదోపిడీ..మద్యం దోపిడీ.. ఇతరదోపిడీల ద్వారా వచ్చే సొమ్ముతో ఓట్లు కొని, వచ్చే ఎన్నికల్లో గెలవాలన్నదే జగన్‌రెడ్డి దుష్టపన్నాగమని పట్టాభి విమర్శించారు.

### కేంద్ర సంస్థలైన విజిలెన్స్, సీబీఐ, ఈడీ దర్యాప్తు జరిపితేనే..

చంద్రబాబు ప్రజలకు ఉచితంగా ఇసుకను అందిస్తే.. అది తప్పని చెబుతూ, ఆయనపై అక్రమంగా కేసు పెట్టిన సీఐడీ వైఖరిని ప్రజలంతా నిలదీయాలి. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుకదోపిడీపై ఇప్పటికే టీడీపీ కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ(ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) కూడా దృష్టిపెట్టాలి. కచ్చితంగా కేంద్ర విజిలెన్స్.. సీబీఐ..ఈడీ వంటి సంస్థలు దర్యాప్తు చేస్తేనే జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా సాగించిన ఇసుక దోపిడీ గుట్టుమట్లు ప్రపంచానికి తెలుస్తాయి. ఆయా విభాగాలన్నింటికీ కూడా మావద్ద ఉన్న ఆధారాలు అందించి విచారణ జరపాలని లేఖలు రాస్తాం. సీఐడీ తమఫిర్యాదుపై స్పందించి,నేడు రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక కుంభకోణంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే, న్యాయస్థానాలను ఆశ్రయించైనా సరే జగన్‌రెడ్డి ఇసుకదోపిడీ అంతు తేలుస్తామని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

# అక్రమంగా మట్టి రవాణా కారణంగా రహదారి ధ్వంసం

## రోడ్డు నిర్మాణం చేపట్టాలని టీడీపీ - జనసేన నాయకుల నిరసనలు



కృష్ణా జిల్లా (చైతన్యరథం): కృష్ణా జిల్లాలో తెలుగుదేశం, జనసేనపార్టీ నాయకులు నిరసనలు చేపట్టారు. కోడూరు మండలం కొత్తపాలెంనుంచి సాలెంపాలెం వరకు ఉన్న రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో నిత్యం ఈ రోడ్డుపై పలు ప్రమాదాలు జరుగుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణిస్తే క్షేమంగా ఇంటికి వెళ్తామనే నమ్మకం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. కొత్తపాలెం నుంచి సాలెంపాలెం వరకు ఉన్న రోడ్డుపై ఎక్కువగా భారీ వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ఈ వాహనాల్లో అక్రమంగా మట్టి రవాణ చేయడం వల్ల ఈ రహదారి పూర్తిగా ధ్వంసం అవుతుందని టీడీపీ జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ గుంతలు ఏర్పడటం వల్ల వారం రోజులక్రితం స్కూల్ బస్సు అదుపు తప్పి కాలువలో పడిందని మండిపడ్డారు. అదృష్టవశాత్తు కాలువలో నీరు లేకపోవడం వల్ల బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు ప్రమాదం తప్పిందన్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్లు చెరువుల్లా మారుతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గతమూడు సంవత్సరాలుగా రోడ్డు వేస్తాం అని చెబుతున్నారు.... కానీ ఇంత వరకు ఎటువంటి ప్రక్రియ చేపట్టలేదన్నారు. ఈ రోడ్డుపై నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అవనిగడ్డ – కోడూరు రోడ్డు నిర్మాణం చేపడతామని స్వయంగా ముఖ్యమంతి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీకే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎన్నికల బాండ్ల వివరాలు సీల్డ్ కవర్‌లో ఇవ్వండి

**అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశం ◆ నేటి సాయంత్రం 5 గంటల వరకు గడువు**

న్యూఢిల్లీ: దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) నోటీసులు జారీ చేసింది. రాజకీయపార్టీలన్నీ వారికి వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను సీల్డ్ కవర్‌లో తమకు పంపించాలని కోరింది. పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులకు నోటీసులు పంపింది. బుధవారం సాయంత్రం ఐదు గంటలలోపు వివరాలు అందజేయాలని ఈసీ నోటీసుల్లో కోరింది. ఈనెల 2వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల బాండ్ల వివరాలు కోరుతున్నట్లు తెలిపింది. ఈ నెల 3వ తేదీనే ఈసీ రాజకీయ పార్టీలకు ఒకసారి నోటీసులు ఇచ్చింది. మరలా రెండోసారి మంగళవారం నోటీసులు పంపింది.

ఎన్నికల బాండ్ల పథకం పారదర్శకంగా లేదని సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ అంశంపై విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ పార్టీలకు విరాళాలు అందజేస్తున్న వారి వివరాలను తెలుసుకునే హక్కు ఓటరుకు ఉంది కదా అని ప్రశ్నించింది. అదే విధంగా కార్పొరేట్ కంపెనీలు అందించే విరాళాలపై పరిమితి ఉండాలని కూడా పేర్కొంది. ఈ నేపథ్యంలోనే అన్ని రాజకీయ పార్టీలు తమకు వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని, వాటిని సీల్డ్ కవర్‌లో తమ ముందు ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# ఏపీ హేట్స్ జగన్.. ఎందుకంటే..!

రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకుంటూ, భూ కబ్జాలకు పాల్పడుతూ, ప్రభుత్వ పథకాల్లో కూడా అవినీతి చేస్తూ పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి తనకు అంటిన బురదను మిగిలిన వారికి అంటించాలని, అందుకోసం అబద్దాలు చెప్పడం, అక్రమ కేసులు పెట్టడం చేస్తున్నారు. ఈ విధంగానే మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత ఎన్.చంద్రబాబునాయుడపైన కూడా అక్రమ కేసులు బనాయించారు. జగన్‌రెడ్డి 43 వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని ఆధారాలతో సహా సీబీఐ కేసు పెట్టింది. కానీ జగన్‌రెడ్డి మాత్రం ఎటువంటి ఆధారాలు లేకుండానే వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి 52 రోజులు జైల్లో ఉంచారు. మరోవైపున తన పినతండ్రి వివేకానందరెడ్డిని చంపిన అవినాష్‌రెడ్డిని కాపాడుతున్నారు. వీటిన్నింటీన గమనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం జగన్‌రెడ్డిని అసహ్యించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే టీడీపీ ఏపీ హేట్స్ జగన్ అంటూ ఓ పుస్తకాన్ని వెలువరించింది. ఆ పుస్తకంలో జగన్‌రెడ్డి చేస్తున్న అక్రమాలను అంకెలతో సహా వివరించింది.

## తన దోపిడీని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెప్పడం జగన్‌రెడ్డి నైజం

- ప్రజా వ్యతిరేక విధానాల నుండి, లక్షల కోట్ల దోపిడీ నుండి, వివేకా హత్యలో తాడేపల్లి ప్యాలెస్ కుట్రల నుండి, భూకబ్జాల నుండి, దొంగ ఓట్ల చేర్పింపు నుండి, ఓటమి భయం నుండి, చంద్రబాబు సభలకు, లోకేష్ పాదయాత్రలకు వచ్చే ప్రజా స్పందన నుండి ప్రజల దృష్టి మళ్ళించే కుట్రతో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించారు. తాను 16 నెలలు జైలులో ఉన్నాడు కాబట్టి ఎదుటి వారిని కూడా జైల్లో పెట్టి పైశాచికానందం పొందాలనే పిచ్చిలో వున్నాడు జగన్‌రెడ్డి.
- జగన్‌రెడ్డిని 16 నెలలు జైల్లో పెడితే ఏ ఒక్క పార్టీ కూడా ఖండించలేదు – ఎందుకు? ఆనాడు సీబీఐ రూ.43 వేల కోట్లు దోపిడీకి రుజువులు చూపింది కాబట్టి...
- చంద్రబాబును జైల్లో పెడితే రాష్ట్రంలో, దేశంలో వున్న పార్టీలన్నీ ఖండించాయి. అన్నివర్గాల ప్రజలు నిరసనోద్యమాలు చేస్తున్నారు. 70 దేశాలలోని తెలుగువారందరూ బాబుకోసం మేము సైతం అని నినదిస్తున్నారు – ఎందుకు?
- ఏళ్ళ తరబడి విచారణ చేస్తున్నా, జైల్లో నిర్బంధించి నెల దాటినా ఒక్క రూపాయి అవినీతి చేసినట్టు ఒక్క రుజువును కూడా సీఐడి కోర్టుకు చూపలేకపోయింది. సీఐడి జగన్ జేబు సంస్థగా మారి అక్రమ కేసులు పెట్టిందని ప్రజలకు స్పష్టమైంది.
- అలాగే చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం ప్రజల కళ్ళముందు కనిపిస్తుంది. తెలుగు వారిని అగ్రస్థానంలో నిలపాలని కఠోర కష్టం చేయడంతోపాటు తన సంతోషాన్ని, కుటుంబాన్ని త్యాగం చేసిన మహోన్నత నాయకుడు చంద్రన్న. ఆయన తెలుగుజాతి సంపద. అందుకే సంఘీభావ ఉద్యమాలు అవిశ్రాంతంగా అన్ని వర్గాలు చేస్తున్నాయి.

## జగనాసుర రక్త చరిత్ర - ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేని టెర్రిస్టు పాలన

- దోపిడీ కోసం నేరాలు చేస్తారు.
- నేరాల నుండి తప్పించుకోవడానికి కుల, మత, ప్రాంతీయ చిచ్చుపెట్టి అధికారంలోకి వస్తారు.
- రూ.3 లక్షల కోట్ల దోపిడీ డబ్బుతో, 151 సీట్ల మందబలంతో బరితెగిస్తారు.
- ప్రశ్నించిన పౌరులు, మీడియా, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, హత్యలు చేస్తారు.
- అవినీతి సాక్షి మీడియా, పాపపు సొమ్ము తిని నీలి మీడియా అబద్ధాలతో ప్రతిపక్ష నేతల శీల హననం చేస్తారు.
- దోపిడీ డబ్బుతో వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ పదేళ్ళ నుండి బెయిల్‌పై ఉంటూ వివేకా హంతకుల్ని రక్షిస్తారు.
- తన దోపిడీని, రక్త చరిత్రను ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధాలే వందసార్లు చెబుతారు.

## బాబాయిపై గొడ్డలి వేటు - క్రూర హత్య

- చిన్నాన్నను క్రూరంగా హత్య చేయించిన అవినాష్‌రెడ్డిని సీబీఐ అరెస్టు నుండి తప్పించడానికి జగన్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.
- వివేకా హత్య చేయబడ్డారని జగన్‌రెడ్డి, భారతిరెడ్డికి ఆరోజు తెల్లవారుజాము 5 గంటలలోపే తెలిసిందని బట్టబయలైంది.
- సాక్షిలో గొడ్డలిపోటును గుండెపోటుగా ప్రచారం చేశారు.
- గొడ్డలివేటు వెలుగులోకి వచ్చిన తర్వాత నారాసుర రక్తచరిత్ర అని చంద్రబాబుకు అంటగట్టే కుట్ర చేశారు.
- పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని కాపాడడం కోసం వివేకా కుమార్తె డా॥ సునీతారెడ్డి, ఆమె భర్తకు హత్యానేరం అంటగట్టే అబద్ధపు ప్రచారం సాక్షిలో చేస్తున్నారు.
- తాడేపల్లి ప్యాలెస్ మిస్టరీ లేకుంటే ఇలా ఎలా జరుగుతుంది?

## ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలు, పౌరులపై అక్రమ కేసులు - హత్యలు

| హోదా | కేసులు మోపబడిన వారి సంఖ్య |
|---|---|
| టీడీపీ నేతలపై అక్రమ కేసులు | 365 |
| టీడీపీ కార్యకర్తలు | 1457 |
| సోషల్ మీడియా కార్యకర్తలు | 100 |
| అమరావతి రైతులు | 2,600 |
| పుంగనూరు, మదనపల్లి, పీలేరు | 600 |
| యువగళం పాదయాత్రికులపై | 120 |
| టీడీపీ నేతల హత్యలు | 73 |
| **మొత్తం** | **5,388** |

- (మిగతా వివరాలు 8లో)

- 2018లో చంద్రబాబు గారి పాలనతో పోలిస్తే ఇప్పుడు మహిళలపై అత్యాచారాలు 22%, దాడులు 15%, ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసులు 31% పెరిగాయి
- నాలుగేళ్లలో రాష్ట్రంలో మహిళలపై 52,587 నేరాలు జరిగాయి. అంటే రోజుకు సగటున 50, గంటకు రెండు నేరాలు నమోదవడం
- మీడియాను నిలువరించేందుకు జీవో నెం.2430 తెచ్చి అక్రమ కేసులు పెట్టారు.
- జీవో నెం.1 తెచ్చి ప్రజలు, ప్రతిపక్షాలు గొంతెత్తకుండా ప్రజాస్వామ్యాన్ని హరించేందుకు ప్రయత్నించారు.
- నాలుగేళ్లలో 73 మంది టీడీపీ కార్యకర్తలను కిరాతకంగా హత్య చేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టారు.
- న్యాయం చేయమన్న రైతుల చేతులకు బేడీలేసి తప్పుడు కేసులు పెట్టి వేధించారు

### వ్యవస్థల విధ్వంసం

#### ఎ) పంచాయతీ ఎన్నికల్లో అక్రమాలు

అక్రమ కేసులు ........................................ 266
బలవంతపు నామినేషన్ల ఉపసంహరణ................ 935
ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు .............................. 94
హత్యలు ...................................................... 2
హత్యాయత్నాలు ........................................... 34
దాడులు .................................................... 118
కిడ్నాప్ లు ................................................... 48
బెదిరింపులు ............................................... 201
ఆస్తుల విధ్వంసం ....................................... 118

#### బి) ప్రజాభిమానం కోల్పోతున్న జగన్‌రెడ్డి - దొంగ ఓట్ల కుట్రకు దిగజారాడు

- తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లోను, కుప్పం మున్సిపల్ ఎన్నికలు, పట్టభద్రుల ఎన్నికల్లో వైకాపా దొంగ ఓట్ల కుట్రలు బహిరంగమయ్యాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లపై అసలు ఓటర్లు విజయం సాధించారు.
- ఫారం-7 దుర్వినియోగం చేస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 6వేల ఓట్లు గోల్‌మాల్‌కి ప్రయత్నం చేశారు. అది రుజువై అనంతపురం జడ్పీ సీఈవోఅయిన కె.భాస్కర్‌రెడ్డిని, ఉరవకొండ నియోజకవర్గ ఈఆర్వో(ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి) అయిన శోభ స్వరూపారాణిని సస్పెండ్ చేయడం జరిగింది.
- పర్చూరు నియోజకవర్గంలో అక్రమంగా 12 వేల ఓట్లు తొలగించారు. ఇందుకు సంబంధించి 12 మంది వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయడం జరిగింది.
- కావలి నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా 500కు పైగా ఓట్లు తొలగించారు.
- అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో 70,600 ఓట్లు తొలగించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 17,400, మాడుగులలో 9,500, పెందుర్తిలో 5,800, యలమంచిలిలో 8,400, పాయకరావుపేటలో 4,800. అనకాపల్లిలో 10,500, చోడవరంలో 14,200 ఓట్లు ఎలాంటి కారణం చూపకుండానే వాలంటీర్లు తొలగించారు.
- విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఏడాదిన్నరలో ఏకంగా 40 వేల ఓట్లు తొలగించారు.
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం బూత్ నెం.152లో ఒకే డోర్ నెంబర్ తో 506 ఓట్లు నమోదు చేశారు. మరోవైపు డోర్ నెంబర్ లేకుండా 35వ వార్డులో 500 ఓట్లు నమోదు చేశారు.
- పిఠాపురం నియోజకవర్గంలో 28 బూత్ లలో నిబంధనలకు విరుద్ధంగా పెద్దఎత్తున ఓట్ల తొలగించారు.
- కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 12 మంది వైసీపీ నేతలపై కేసులు నమోదు చేశారు.
- ఒకే కుటుంబంలోని వారిని వివిధ పోలింగ్ కేంద్రాలకు మార్పు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు తారుమారు చేశారు.
- ఉరవకొండ, పర్చూరు నియోజకవర్గాలలో పయ్యావుల కేశవ్, ఏలూరు సాంబశివరావుగార్లు దొంగ ఓట్లపై ఎన్నికల అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసి అక్రమాలకు పాల్పడిన అధికారులను సస్పెండ్ చేసే వరకు పట్టువిడవకుండా కృషి చేశారు. ఇలాగే ఇతర నియోజకవర్గాల్లో చేయగలిగితే మన పార్టీ ఓట్ల తొలగింపుపై బ్రేక్ పడుతుంది.

బీసీ సమస్యలపై పోరాడుదాం..

# బీసీ ద్రోహి జగన్ రెడ్డిని పడగొడదాం..

## బీసీల రౌండ్ టేబుల్ సమావేశంలో ధ్వజమెత్తిన బీసీ నేతలు






కాకినాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో 'బీసీలకు వైసీపీ ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం'లో భాగంగా కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం సాయంత్రం కాకినాడ సూర్య కళామందిరంలో నిర్వహించారు. బీసీ ఉద్యమ పితామహుడు జ్యోతిరావు పూలే, టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్.టి. రామారావు విగ్రహాలకు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, సిపిఎం నాయకులు తాటిపాక మధు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాకినాడ సిటీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ... నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో బీసీ సంక్షేమాన్ని తుంగలో తొక్కిందన్నారు. ప్రశ్నించిన బీసీ నేతలపై అణచివేత ధోరణితో అక్రమ కేసులు బనాయించి వేధించిందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీసీ సంఘాలను, విపక్షాలను ఏకం చేసి ప్రభుత్వ తీరుపై పోరాడేందుకు టీడీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో ఈ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి పలు కులసంఘాల నాయకులు తమ జీవితాలనే త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితులలో కుల సంఘాల నేతలలో స్తబ్ధత నెలకొందన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి ఈ ప్రభుత్వం వేధిస్తుందని ఆయన విమర్శించారు. జగన్ పాలనలో సామాజిక న్యాయం ఎండమావేనని అన్నారు. విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిధున్ రెడ్డి సామంతులుగా పాలన చేస్తున్నాడని మండిపడ్డారు. జిల్లాలో పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణు, దాడిశెట్టి రాజా మంత్రులుగా ఉన్నా వారి మీద అజమాయిషీ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిదేనని కొండబాబు విమర్శించారు.

**బీసీలు బలహీన వర్గాలం కాదు.. బలమైన వర్గం : రెడ్డి సుబ్రహ్మణ్యం**

ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... సమాజంలో సగం పైగా ఉన్న మనం బలహీన వర్గాలం కాదు.. బలమైన వర్గమేనని అన్నారు. మన హక్కులను మనం పోరాడి సాధించుకోవాలన్నారు. జ్యోతిరావు పూలే, అంబేద్కర్, విపి సింగ్, ఎన్టీఆర్ బిసిలకు చేసిన సేవలను ఆయన స్మరించారు. 18వ శతాబ్దంలోనే బిసి హక్కుల కోసం గళం విప్పి పూలే మనకు స్ఫూర్తిదాయకంగా నిలిస్తే, టిడిపి స్థాపన ద్వారా బిసిలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థలలో ఎన్టీఆర్ 27 శాతం రిజర్వేషన్లు ఇస్తే చంద్రబాబు దానిని 34 శాతానికి తీసుకు వెళ్ళారని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల రిజర్వేషన్లు 27 శాతానికి పడిపోవడం వల్ల 16 వేల మంది బీసీలు స్థానిక సంస్థలలో పదవులు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ హక్కుల పరిరక్షణకు జరిగే ఈ పోరాటానికి టీడీపీ పెద్దన్న పాత్ర పోషిస్తోందని, మిగిలిన పార్టీలు, కుల సంఘాల నాయకులు కూడా టీడీపీతో కలిసి రావాలని సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.

**బీసీల 30 సంక్షేమ పథకాలను రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం : ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు**

బీసీలకు స్థానిక సంస్థలలో టీడీపీ కల్పించిన 34 శాతం రిజర్వేషన్లు వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 27 శాతంకు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు సంబంధించిన 30 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది బీసీలు జగన్ పాలనలో హత్యకు గురయ్యారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ తప్పులను ప్రశ్నించిన బీసీ నేతలపై కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వస్తే బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారని దువ్వారపు రామారావు తెలిపారు.

**జగన్ కనుసన్నల్లో సజ్జల రామకృష్ణారెడ్డి పాలన : సీపీఐ నాయకులు తాటిపాక మధు**

వైసీపీ పాలనలో సామాజిక న్యాయం, ఎస్సి, బీసీల సాధికారత ఎండమావేనని సీపీఐ నాయకులు తాటిపాక మధు వ్యాఖ్యానించారు. జగన్ కనుసన్నలలో సజ్జల రామకృష్ణారెడ్డి పాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. మంత్రులు ఏ ఫైళ్ళపై సంతకాలు చేయాలో కూడా సజ్జలే నిర్దేశిస్తారని ఆయన మండిపడ్డారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 27 సంక్షేమ హాస్టళ్లు ఎత్తివేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జగన్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని మధు విమర్శించారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, బిసిలకు కేటాయించిన భూములను కూడా వైసీపీ పాలకులు లాక్కున్నారని మండిపడ్డారు.

**బీసీ కులగణన జరిగి తీరాలి : యుటిఎఫ్ నాయకులు ఇళ్ళ వెంకటేశ్వరరావు**

రాజ్యాంగ పదవుల్లో మన వాటా, విద్యా, ఉద్యోగాలలో మన వాటా, సంక్షేమ పథకాలలో మన వాటా ఏ విధంగా కోల్పోయామనేది మనం గమనించాలని యుటిఎఫ్ నాయకులు ఇళ్ళ వెంకటేశ్వరరావు సూచించారు. బీసీ గణనను స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వాలు అటకెక్కించాయని ఆరోపించారు. 1931 జనాభా లెక్కల ఆధారంగానే బీసీ జనాభాను 50 శాతంగా గుర్తించి బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చారని తెలిపారు. రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు సక్రమంగా జరగాలంటే, శ్రామిక, ఉత్పత్తి కులాలుగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే కులగణన జరిగి తీరాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 287 మంది రెడ్లు వివిధ పదవులు పొందారని, ఇది రెడ్డి రాజ్యమా? ప్రజాస్వామ్యమా? అని ఆయన ప్రశ్నించారు.

**ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్ల అమలుకు ఉద్యమించాలి : సీపీఎం నాయకులు వీరబాబు**

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో 19 మంది న్యాయమూర్తులుంటే అందులో ఒక్క బీసీ వ్యక్తి కూడా అవకాశం లేదంటే దేశంలో సామాజిక న్యాయం ఏవిధంగా ఉందో స్పష్టమవుతుందని సీపీఎం నాయకులు వీరబాబు వ్యాఖ్యానించారు. జనాభా లెక్కలలో కులగణన చేపడితే సామాజిక వర్గాల ప్రాధాన్యత స్పష్టమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ విధమైన ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరగకపోవడం వల్ల ఎస్సీ, బిసిలలో నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. ప్రభుత్వం వివిధ రంగాలను ప్రైవేటుపరం చేస్తోందని, ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్ల అమలుకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

**రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిద్దాం : జనసేన నాయకురాలు కడలి ఈశ్వరీ**

రాక్షస పరిపాలన నుండి రాష్ట్రానికి విముక్తి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందు కోసం టీడీపీ – జనసేన కలిసి అడుగేస్తున్నాయని చెప్పారు. బీసీలంతా టీడీపీ– జనసేన కూటమిని బలపరచాలని ఆమె కోరారు. వైసీపీ పాలనలో బీసీలకు కుర్చీ కూడా లేని కార్పొరేషన్ పదవులిచ్చారని ఆమె మండిపడ్డారు.

**బీసీల ఐక్యతే లక్ష్యంగా రౌండ్ టేబుల్ సమావేశాలు : టీడీపీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి**

బీసీల సంక్షేమానికి తోడ్పడే విధంగా వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాల అభిప్రాయాలు సేకరించి టీడీపీ మేనిఫెస్టోలో పెడతామని టీడీపీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి తెలిపారు. బీసీల ఐక్యతే లక్ష్యంగా అన్ని జిల్లాల్లో ఈ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ఎనిమిది జిల్లాల్లో ఈ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు యనమల కృష్ణుడు, పిల్లి సత్యనారాయణమూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, టీడీపీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, బిసి నాయకులు చొల్లంగి వేణుగోపాల్, భాస్కర్, బిజెపి నాయకులు ఒబ్బినేని గంగాధర్, కాకినాడ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు చెల్లూరి సత్యనారాయణ, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ, బిసి నాయకులు దుర్గా రమేష్, 93 కులాల బిసి ఐక్య వేదిక నాయకులు గణేష్, సిఐటియు నాయకులు దువ్వా శేషుబాబ్జీ, సిపిఎం నాయకులు మోర్త రాజశేఖర్, ఎఐటియుసి నాయకులు తోకల ప్రసాద్, తూర్పుకాపు సంఘం అధ్యక్షులు ఎం. నారాయణ స్వామి, టీడీపీ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, బిసి సేన నాయకులు యనమదల రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా అమెరికాలో టీడీపీ-జనసేన ప్రవాసాంధ్రులు ఆత్మీయ సమావేశం



### సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మన్నవ మోహన కృష్ణ

### విపరీతమైన చలిని సైతం లెక్కచేయని ప్రవాసాంధ్రులు

అమెరికా : "మేము సైతం బాబు కోసం"అంటూ అమెరికాలోని న్యూ జెర్సీలోని ఎడిసన్ నగరంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ మచ్చలేని నేత చంద్రబాబు నాయుడుకు అవినీతి రంగు పోయడానికి జగన్ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. నీతి, నిజాయితీలకు నిలువుటద్దమైన చంద్రబాబుకు ఆపద కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు ప్రజలతో పాటు ప్రవాసాంధ్రులు కూడా వెన్నుదన్నుగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ మనుగడకే పరీక్ష అని ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టడానికి, తెలుగుదేశం పార్టీ జనసేన కూటమిని గెలిపించడానికి ప్రతి ప్రవాసాంధ్రుడు వెన్నుదన్నుగా నిలవాలని మన్నవ మోహనకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ప్రవాస భారతీయులు "మేము సైతం బాబు కోసం" అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ఆమోదించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమికి అమెరికాలోని తెలుగు ప్రజలతో పాటు విదేశాలలోని ప్రతి ఆంధ్రుడు సంఘీభావంగా నిలవాలని కోరుతూ ఆత్మీయ సమావేశం తీర్మానించింది.

ఈ కార్యక్రమాని 500 మందికి పైగా ప్రవాసాంధ్రులు, తెలుగు దేశం పార్టీ అభిమానులు, జనసేన పార్టీ అభిమానులు భారీగా పాల్గొన్నారు. శ్రీహరి మందడి, రమేష్ నూతలపాటి, మోహన్ కుమార్, వంశీ వెనిగళ్ల, వెంకట్ సూద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యటానికి వారు విశేష కృషి చేశారు.

# ప్రజల ప్రాణాలతో జగన్‌రెడ్డి ప్రభుత్వం చెలగాటం

**- ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారని మండిపడ్డ మాజీ మంత్రి ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చి రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నిప్పుల చెరిగారు. తండ్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను కూడా కొనసాగించలేని దిక్కుమాలిన స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి వచ్చింది మొదలు ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తూ వస్తోన్న ఆరోగ్యశ్రీ పథకం అమలే అందుకు నిదర్శనం అన్నారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటూ ప్రచారాన్ని ఊదరగొడుతూ వైద్య ఆరోగ్య సేవల రూపురేఖలు మార్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో చూస్తే పెండింగ్ బకాయిలతో పాటు ఇతర డిమాండ్లు నెరవేర్చకపోతే ఈనెల 27 నుంచి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలు బంద్ చేస్తామని ప్రైవేటు ఆస్పత్రులు అల్టిమేటం జారీ చేశాయని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకుని పోతే వాళ్లు మాత్రం ఏం చేస్తారు? అడిగారు, బ్రతిమాలారు, చివరకు విధి లేని పరిస్థితుల్లో సేవలు నిలిపివేస్తామని హెచ్చరిక పంపారని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యశ్రీ విషయంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదు. 4 నెలల వ్యవధిలో 2సార్లు సేవలు నిలిపివేస్తామంటూ ప్రైవేటు ఆస్పత్రులు నోటీసులు ఇచ్చాయి. నెలల తరబడి బిల్లులు చెల్లించడం లేదు. ఆన్‌లైన్ సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేసినా ఒక్క బిల్లుకు కూడా మోక్షం లభించడం లేదన్నారు. పేదల పక్షపాతిని అని చెప్పుకునే జగన్ రెడ్డి పాలనలో ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఇంతటి సంక్షోభంలో చిక్కుకుపోవడానికి కారణం ఎవరు? పేరుకు మాత్రం రూ. 1000 ఖర్చు దాటే ప్రతి అనారోగ్యాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తారు, ఆ పరిధిలోకి వచ్చే వ్యాధుల సంఖ్య పెంచామంటారు. కానీ క్షేత్రస్థాయిలో ఆస్పత్రులకు వెళ్లినప్పుడు కనీసం చికిత్సలు లభించనప్పుడు మీరు ఏం చేసి ఏం లాభమని? ప్రత్తిపాటి అన్నారు. జగన్ ప్రభుత్వం వేధింపులకు భయపడి ప్రైవేటు ఆస్పత్రులు అసలు బకాయిలెంతో కూడా బయటకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. కొంతకాలంగా తరచు ఆస్పత్రులకు పేరుకు పోతున్న బకాయిలు, వాటిపట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే అసలు ఆరోగ్యశ్రీని కొనసాగించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఉందా? లేదా? అన్న అనుమానం కలుగుతోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ వ్యక్తిగత ప్రచారం, పార్టీ వందిమాగాదులకు దోచిపెడుతున్న వందల కోట్లలో కాస్తంత దోపిడీ తగ్గించుకున్నా ఆరోగ్యశ్రీ బిల్లులు ఎప్పటికప్పుడు కట్టేయొచ్చు కదా? ఇలాంటి పరిస్థితులు ఉంటే ప్రైవేటు ఆస్పత్రుల నుంచి మెరుగైన వైద్య సేవలు ఎలా లభిస్తాయి? అని ప్రశ్నించారు. ఈ పరిణామాల్లో వైద్యం అందక ఏ ఒక్క పేదవాడి ప్రాణానికి ఆపద వాటిల్లిన అవి జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలుగా భావించాల్సి వస్తుందన్నారు.

## మాలేపాటి తోపాటు
# పలువురు నేతలు అరెస్ట్

**కావలి (చైతన్యరథం) :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మరియు కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, అల్లూరు మండల టిడిపి ముఖ్య నాయకులు బీద గిరిధర్ తదితర తెలుగుదేశం పార్టీ శ్రేణులు కలిసి ఈరోజు నెల్లూరులోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద రైతులకు సాగునీరు అందించాలని ఆందోళన చేపట్టారు. భారీగా మోహరించిన పోలీసు బలగాలను నెట్టుకుంటూ కార్యాలయం వైపు దూసుకెళ్లారు. నీటి మేనేజ్మెంట్ చేయలేని అసమర్థ పాలన జగన్ ప్రభుత్వానిదని, డౌన్ డౌన్ సీఎం అంటూ నినాదాలు చేశారు.

డెల్టా ప్రాంత రైతుల హక్కులకోసం, మొదటి పంట నీటి కోసం ఎక్కడి దాకా అయినా పోరాటం చేస్తాం అని, నీళ్ళు ఇవ్వక పోతే ఇటువంటి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వీరిని అరెస్టు చేసి నెల్లూరు 5వ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.



# అభివృద్ధికి ఆచూకీ ఏదీ జగన్ రెడ్డీ?




**- మొహమ్మద్ నసీర్ - వైసీపీ చేపట్టిన ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమానికి వ్యతిరేకంగా ఏపీహేట్స్ పేరుతో నిరసన కార్యక్రమం**

**గుంటూరు (చైతన్యరథం):** జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ నాలుగున్నరేళ్లలో ఒక తట్టమట్టి కూడా వేసి అభివృద్ధి పనులు చేపట్టలేదని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. గుంటూరు నగరంలోకి ప్రవేశించే ప్రధాన రహదారిగా ఉన్న నందివెలుగు రోడ్డు బ్రిడ్జి పనులు గత నాలుగున్నరేళ్లగా ఒక శాతం కూడా జరగలేదని, బ్రిడ్జ్ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో ఈ రహదారిలో ప్రయాణించాలంటే ప్రజలు భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి మొహ్మద్ నసీర్ నందివెలుగు రోడ్డులోని బ్రిడ్జ్ పనులను పరిశీలించారు. జగన్‌రెడ్డి ప్రచార ఆర్భాటం పిచ్చి పరాకాష్టకు చేరిందని, దీంతో ఏపీ నీడ్స్ జగన్ అనే కొత్త నాటకంతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి తాము వ్యతిరేకంగా ఏపీ హెట్స్ జగన్ పేరుతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ముస్తఫా పూర్తి డమ్మీగా మారిపోయారని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యే చేతగానీతనం వల్లే నేడు అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. నందివెలుగు, గుంటూరు మార్గంలో నిర్మాణంలో ఉన్న ఓఆర్ ఆర్ బ్రిడ్జ్ పనులు వెంటనే చేపట్టాలని నసీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాల్లవుల అశోక్, జస్వంత్, నాగిరెడ్డి, శ్రీను నాయక్,రఫీ, వేములకొండ శ్రీనివాస్, జమీర్, నాగూర్ మీరా,వరలక్ష్మి, అన్వర్, ప్రభా కర్, నాయబ,నరసింహారావు, మల్లంపూడి శ్రీనివాసరావు, ఉస్మాన్, సూరే శ్రీనివాసరావు, బ్రహ్మసాని శ్రీనివాసరావు, అఫ్రోజ్, మురళి, నరేంద్ర, కొండలు,నాగరాజు, బాజీ, రతయ్య, ఖలీల్, నాయుడు మధు తదితరులు పాల్గొన్నారు.



గాజువాక **65** వార్డులో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిలు విశాఖ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీను విచ్చేసి సూపర్ సిక్స్ పథకాలకు పై తమ అమూల్యమైన సందేశాన్ని ప్రజలతో వివరించారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో
# తానా సేవా కార్యక్రమాలు అభినందనీయం

**- తానా నూతన అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు కు అభినందనలు**



**గన్నవరం (చైతన్యరథం):** ఉత్తరా అమెరికా తెలుగు సంఘం-తానా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత నిరంజన్ శృంగవరపు మొదటిసారిగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనటానికి విజయవాడ విచ్చేసిన సందర్భంగా ఈరోజు ఉదయం విజయవాడ మొగల్ రాజపురంలోని ఓ హెూటల్ లో సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా నిరంజన్ శృంగవరపుని కలిసి దృశ్యాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ తానా అమెరికా దేశంలోనే కాకుండా తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాతల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలు, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు,కంటి వైద్య శిబిరాలు, రైతుల కు రక్షణ కిట్లు ,పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు,మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ,ఆడపిల్లలకు సైకిళ్ళ పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారాదన పేరుతో సీనియర్ నటీ నటులకు సన్మాన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తుందని,రాబోయే రెండు సంవత్సరాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమి స్ఫూర్తి తో తానా సభ్యులు తమ పుట్టిన గ్రామాలకు ఇప్పటికే పాఠశాలల అభివృద్ధికి,మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్మాణం,గ్రామాల మౌలిక వసతులు అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని, ఉమ్మడి కృష్ణా జిల్లాలో నిరంజన్ శృంగవరపు ఆధ్వర్యంలో రాబోయే రెండు సంవత్సరాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ అధ్యక్షులు మోటేపల్లి సత్యనారాయణ,భారత స్వాభిమాన్ ట్రస్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. దుర్గారావు, పారిశ్రామికవేత్త పర్వతనేని ప్రేమ్ కుమార్, న్యాయవాదులు కొంగర సాయి, డీ.రమేష్ కుమార్,కె.ఎల్.సి.ఈ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సూరపనేని జనార్ధన్, జిల్లా రైతు నాయకులు గుడపాటి తులసీ మోహన్, జిల్లా యువత నాయకులు వెనిగళ్ళ జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ ముస్లింలకు పథకాలు నిల్..

**- కుర్చీలు, మీటింగ్ లు లేని పదవులు ఫుల్**

**- టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మీర్జా మాజేద్ రజా**



**పామర్రు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలను దగా చేసిందని రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మీర్జా మాజేద్ రజా మండిపడ్డారు. నియోజకవర్గంలోని అలినఖీపాలెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారాలు లేని పదవులు ముస్లింలకు కట్టబెట్టి పథకాలన్నీ రద్దు చేసిందని అన్నారు. కీలక ఎమ్మెల్యే, మంత్రి పదవులను తన వర్గానికి కట్టబెట్టిన జగన్ రెడ్డి... మైనార్టీలకు నిధులు, విధులు లేని పదవులు కట్టబెట్టారని అన్నారు. టీడీపీ హయాంలో మైనార్టీలకు చంద్రబాబు పెద్దపీట వేశారని, ముస్లిం సంక్షేమం కేవలం టీడీపీతోనే సాధ్యమన్నారు. టీడీపీ అమలు చేసిన అనేక పథకాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసిందని, టీడీపీ హయాంలో అమలు చేసిన దుల్హాన్ పథకం ద్వారా ఐదేళ్లలో 48,693 మందికి లబ్ధి చేకూరిందన్నారు. దుల్హాన్ కంటే గొప్పగా పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి... మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి ఖర్చు చేయకుండా దాదాపు 1,483.62 కోట్ల మైనారిటీ నిధులను దారి మళ్లించారని, ఏపీలో వర్ఫ్ బోర్డుకు 65వేల ఎకరాల భూములున్నాయి. అందులో 30వేల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. ప్రభుత్వ పెద్దలే రాబందుల్లా మైనార్టీ భూములను కబ్జాలు చేస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ నిధులు, దుకాన్ మకాన్, విదేశీ విద్యాధరణ, ఎన్టీఆర్ ఉన్నత విద్య, దుల్హాన్ వంటి పథకాలు రద్దుతో పాటు మసీదులకు మరమ్మత్తులు లేకుండా చేశారని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఎటు వంటి నిధులు విడుదల చేయలేదని, ఉర్దూ భాషాభివృద్ధికి తీసుకు న్న చర్యలు శూన్యమన్నారు. షాదీఖానాలు నిర్మాణం పూర్తిగా నిలిపివేశారని అన్నారు.

### మా విద్యను కాపాడండి..

# మా భవిష్యత్తును కాపాడండి



- పిల్లలే దేశ భవిష్యత్తని, ముందుకు తీసుకెళతారు
- జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాలల దినోత్సవం దేశ వ్యాప్తంగా జరుపుకుంటాం
- లక్షలాది పిల్లలకు విద్యను దూరం చేసి ఆడుకుంటున్న ప్రభుత్వం
- పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు

**విజయనగరం (చైతన్యరథం):** ప్రభుత్వ పాఠశాలలను ఎత్తివేసిన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల ప్రవేశాలు తగ్గిపోయినందున బాలల దినోత్సవం రోజున అనగా ఈరోజు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ఆధ్వర్యంలో దాసన్నపేట రైతు బజార్ జంక్షన్ నుండి బాబామెట్ట ఎం.ఇ.ఒ. గారి కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి కార్యాలయంలో అధికారులకు విద్యార్థులు పువ్వులు ఇచ్చి "మా విద్యను, మా భవిష్యత్తు ను కాపాడాలని" కోరారు. అనంతరం పూసపాటి అశోక్ గజపతి రాజు మీడియా మాట్లాడుతూ.. పిల్లలే దేశ భ్యవిష్య త్తు అని, అందుచేత మన దేశ మొదట ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాలల దినోత్సవం దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలోనే తగ్గాయని అన్నారు. మా విజయనగరం నియోజకవర్గం లో కూడా కొన్ని పాఠశాల లు ఎత్తివేశారని, ఆ విద్యార్థులే ఈరోజు విద్యాశాఖ అధికారులకు ఒక పువ్వు ఇచ్చి వారి విద్యను, వారి భవిష్యత్తు ను కాపాడాలని కోరారని అన్నారు. లక్షలాది మంది పిల్లలకు వారి విద్యను , వారి భవిష్యత్తును దూరం చేస్తున్న ప్రభుత్వమిదని,ఈ విషయం గురించి విద్యాశాఖా మంత్రి మాట్లాడరు, ప్రజా ప్రతినిధులు మాట్లాడారన్నారు. పిల్లలకు ప్రాథమిక విద్య అందించ డం భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు, అలాంటి లక్షలాది పిల్లలకు విద్యను దూరం చేసి వారి భవిష్యత్తుతో ఆడుకుంటుంది ఈ ప్రభుత్వం.

రాజ్యాం గాన్ని అమలు చేయవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేసారు. పిల్లలు ఒక పువ్వు అధికారికి అందించడానికి వెళ్తే లోపాలకి రాకూడదు అని చెప్పడం బాధాకరమని అన్నారు. మన ప్రభుత్వానికి సిగ్గు వచ్చి, మన మంత్రులకు వారి బాధ్యతలు గుర్తు వస్తే ఇలాంటి సమస్యలు ఎదురవవని అన్నారు.పిల్లల భవిష్యత్తుతో, వారి విద్య తో ఆడుకుంటున్న ప్రభుత్వ తీరుని ఖండిస్తున్నామని అశోక్ గజపతి రాజు అన్నారు.

### సామాన్యులపై

## వైసీపీ పన్నుల భారం

- పన్నులు తగ్గించకపోతే ఉద్యమం చేపడతాం..
- ప్రజల వైపు నిలబడే ప్రజాప్రతినిధులు వైసీపీలో లేరా?
- మాట్లాడితే టికెట్ రాదని భయమా అనీల్..!
- పెరిగిన పన్నుల భారం తగ్గించాలంటూ నెల్లూరు అడిషనల్ కమిషన్‌కు విన్నవించిన కోటంరెడ్డి

**నెల్లూరు (చైతన్యరథం):** కల్లబొల్లిమాటలు చెప్పి... అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం... ప్రజలపై విపరీతమైన పన్నులభారం మోపి నట్టేట ముంచుతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులతో కలిసి పెంచిన పన్నులను తగ్గించాలని కోరుతూ నిరసన చేపట్టారు. అనంతరం అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కోటంరెడ్డి... తమ నివేదనను ప్రభుత్వానికి పంపాలంటూ కోరారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను... గెలిచిన తర్వాత వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు.

విపరీతంగా అన్నీ రకాల పన్నులు పెరిగి సామాన్యప్రజలు అల్లాడుతుంటే... వారి వైపు మాట్లాడే ప్రజాప్రతినిధులు వైసీపీ ప్రభుత్వంలో లేరా అంటూ ప్రశ్నించారు. ఏమి అనీల్ మాట్లాడితే టికెట్ రాదని భయమా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. టీడీపీ ప్రభుత్వహయాంలో తాము ప్రజల వైపు పోరాడమని చెప్పారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అదేక్షులు మామిడాల ఉచిభవానేవార్ ప్రసాద్, జాఫర్ షరీఫ్, జహీర్,మహేంద్ర రెడ్డి,సుజన, పెంచియహ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### మైనార్టీ సంక్షేమం గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న జగన్ రెడ్డి



- వైసీపీ పాలనలో మైనార్టీలకు ఒరిగిందేమి లేదు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.డీ నజీర్

**విశాఖ (చైతన్యరథం):** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజూ సైతం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అన్నీ అబద్దాలే మాట్లాడారని, మైనార్టీలను ఆదుకున్నది వైసీపీ ప్రభుత్వమని గొప్పలు చెప్పుకున్నంత మాత్రాన మైనార్టీలకు ఒరిగిందేమి లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.డీ నజీర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనార్టీల కోసం రూ. 23176 కోట్లు వెచ్చించామని పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, జగన్ దగా చేసినట్లుగా మైనార్టీలను ఇంకెవరూ చేయలేదన్నారు. టీడీపీ హయాంలో పేదలకు ఇచ్చే రంజాన్ తోఫా రద్దు చేయడంతో పాటు షాదీ ముబారాక్ లాంటి సంక్షేమ పథకాలను రద్దు చేసి మైనార్టీల గొంతు కోశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వేధింపులకు పాల్పడటంతో నంద్యాలలో అబ్దుల్ సలాం అనే మైనార్టీ కుటుంబం సమేతంగా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం అందరినీ కలవరపరిచిందన్నారు. నరసరావుపేటలో మసీదు అభివృద్ధి ప్రశ్నించిన వ్యక్తిని వైసీపీ గుండాలు దాడి చేసి హత్య చేశారని, పలమనేరులో వైసీపీ నాయకుడి కుమార్తె కంటే మైనార్టీ కుటుంబానికి చెందిన మిస్బాకు ఎక్కువ మార్కులు వస్తాయని వేధించడంతో మిస్బా ఆత్మహత్య చేసుకుందన్నారు. ప్రజల్ని దోచుకోవడానికే తాను అధికారంలోకి వచ్చాను అన్నట్లుగా జగన్ రెడ్డి ప్రవర్తన ఉందన్నారు. జగన్ రెడ్డికి పేదలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయిపోయిందని రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అబ్దుల్ చిన్ రహ్మాన్, షేక్ బాబ్జి, జఫ్రురూల్లా, సలీమ్ , పార్లమెంటు అధ్యక్షులు షేక్ రామ్ తుల్లా, మహమ్మద్ గౌస్, ఇలియాస్, మహమ్మద్ రహమతుల్లా, గఫూర్, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు జగన్ నమ్మకద్రోహం

- ఏం ఉద్ధరించారని సామాజిక బస్సుయాత్ర ?
- చైర్, టేబుల్ తప్ప కార్పొరేషన్లకు ఏమిచ్చారో చెప్పండి..
- వెనుకబడిన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచింది మేమే..
- ఈసారి బీసీలమద్దతు టిడిపికే - ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం



**కందుకూరు (చైతన్యరథం):** వైసిపి పరిపాలనలో ఎక్కువగా నష్టపోయింది బీసీ లేనని, వారంతా ఐకమత్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి సత్తా ఏమిటో చూపాలని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బీసీలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై, నెల్లూరు జిల్లా టిడిపి బీసీ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన నెల్లూరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. దానికి సంబంధించి బీసీలను సమాయత్తం చేసేందుకు, కందుకూరులోని పార్టీ కార్యాల యంలో ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేతలంతా సమావేశమ య్యారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం గారు, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కె. పోలిశెట్టి, రాష్ట్ర ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి. లక్ష్మణరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నం దయాకర్ గౌడ్, ఇతర బీసీ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత జరిగిన మీడియా సమావేశంలో **ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ..** జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బలహీనవర్గాలపై అధిక సంఖ్యలో దాడులు జరిగాయని, ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు రుణాలు ఇచ్చి ఆదుకున్నామని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పదుల సంఖ్యలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి,ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, కార్పొరేషన్ ఆఫీసుల్లో చైర్, టేబుల్ తప్ప మరేమీ కనిపించవని విమర్శించారు. అలాంటప్పుడు కార్పొరేషన్లు ఎందుకు ఏర్పాటు చేశారని, అది వెనుకబడిన వర్గాల ప్రజలను మోసం చేయడం కాదా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. బీసీ లను ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని, సామాజిక బస్సుయాత్ర పేరుతో మరో నాటకం మొదలుపెట్టారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలతో నష్టపోని కుటుంబమే లేదని, రాబోయే ఎన్నికల్లో బీసీలంతా ఐకమత్యంగా ఉండి జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని నాగేశ్వరరావు కోరారు. కందుకూరు నియోజకవర్గంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మాలకొండ దేవస్థానం చైర్మన్ పదవుల కేటాయింపులో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని నాగేశ్వరరావు తెలిపారు. ఈ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే నియంత్రత్వ ధోరణితో వ్యవహరిస్తూ బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరులో జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు, అఖిలపక్ష నేతలు హాజరవుతారని నాగేశ్వరరావు తెలిపారు.

**దివి శివరాం మాట్లాడుతూ..** జగన్మోహన్ రెడ్డి అభివృద్ధిని పక్కనపెట్టి, కేవలం బటన్లు నొక్కటం పైనే దృష్టి పెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి ఆర్భాటంగా బటన్లు నొక్కడం తప్ప, సగం మందికి కూడా డబ్బులు జమ కావడం లేదని విమర్శించారు. పత్రికలకు ప్రకటనల పేరుతో వందల కోట్లు దోచిపెడుతున్నారని, వాటిపై శ్వేత పత్రం విడుదల చేయాలని శివరాం డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసినప్పుడు బీసీలంతా ఎన్టీఆర్ వెంట నడిచారని గుర్తు చేస్తూ, మరోసారి బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వెంట నడవాలని శివరాం కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, గుడ్లూరు మండలం బీసీ సెల్ అధ్యక్షుడు గద్దగుంట శ్రీనివాసులు, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, కొమరగిరి రమణయ్య, జాజుల కొండయ్య, తిరుపతి బుల్లయ్య, మద్దసాని శ్రీనివాసులు, పోలుగొంగు కృష్ణ, పాపనబోయిన శ్రీనివాసులు, మేకపోతుల మాలకొండయ్య, కాకు నాగేశ్వరరావు మరియు పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

# అరాచక పాలన అంతానికే టీడీపీ, జనసేన పొత్తు

**- ఆత్మీయ సమావేశంలో ధూళిపాళ్ళ...**



**పొన్నూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో అరాచక పాలన అందం చేయటం కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందడుగు వేశారని అధికారం అంటే పేద ప్రజలకు మేలు చేయడమే కోసమే కానీ ప్రతిపక్షాలపై పక్ష సాధింపు చర్యలు చేయటం కాదని పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో గల డివిసీ కళ్యాణమండపంలో పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలియజేశారు. **ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ..** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యక్రమాల కోసం ప్రజలను కలవడం కోసం వైజాగ్ వెళ్తుంటే ప్రభుత్వం అటు అడుగున అడ్డంకులు రక్షించడమే కాకుండా ఆయనను అడ్డుకున్నారు. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై కేసులు పెడుతూ వేధించడమే కాకుండా టీడీపీ కార్యాలయం పై దాడి చేసినారు. వైకాపా రాచకలను అంతం పలికేందుకే రెండు పార్టీలు కలిసి ప్రజా పక్షాన పోరాటం చేస్తామని గ్రామస్థాయి నుంచి రెండు పార్టీలు కలిసి సమన్వయంతో పనిచేయటమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణతో అన్నదమ్ముల వలె కలిసి పోరాడుతామని తెలియజేశారు. అవగాహనతో ఆత్మీయంగా ముందుకు సాగుతూ అధినాయకుల లక్ష్యసాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని టిడిపి జనసేన కలిసి అడుగులు వేస్తే మనల్ని ఆపే శక్తి ఎవరికీ లేదని ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ తెలియజేశారు. **జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..** రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కలిసి పని చేయాలని జనసేన మరియు టిడిపి నిర్ణయించుకున్నాయని పార్టీ అది అధినేత నిర్ణయమే మాకు శిరోధార్యమని తెలియజేశారు. రాష్ట్ర రక్షణ కోసం ఎక్కువ తక్కువ అనే ఇగోలు వదిలిపెట్టి ఉమ్మడి కావ్యంతో కలిసి ముందుకు సాగుదాం అని కార్యకర్తలను సూచించారు. పొన్నూరు నియోజకవర్గంలో గత నాలుగున్నర ఏళ్లుగా అభివృద్ధి నిలిచిపోయి అరాచకాలు సాగుతున్నాయని రానున్న ఎన్నికలలో సైకో పాలన పోయి సంకీర్ణ పాలన వచ్చేలా టిడిపి జనసేన కలిసి పోరాటం చేస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వడ్రానం మార్కండేయులు, పెదకాకాని చేబ్రోలు పొన్నూరు మండల పట్టణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, వివిధ విభాగాల సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుందాం

**- అంటున్న రామచంద్రపురం ఎస్సీ కాలనీ గ్రామ వాసులు ..**

**తిరువూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శావల దేవదత్, విస్సన్నపేట మండలం, కలగర - రామచంద్రపురం గ్రామంలో "మార్నింగ్ వాక్" లో భాగంగా ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 2024 లో బాబుని గెలిపించాలని హరిజన వాడలో కలియ తిరుగుతూ ప్రజలను కోరడం జరిగింది. టీడీపీ అధికారంలోకి రాగానే "భవిష్యత్తుకు గ్యారెంటీ" సూపర్-6 పథకాలను అర్హులం దరికీ అందిస్తామని ఆయన భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆగిపోయిన రాష్ట్ర అభివృద్ధిని పునర్నిర్మించడానికి చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవటం ఎంతో అవసరం అని, ఎస్సీ కాలనీ వాసులు ముక్త కంఠంతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ భాస్కరరావు, పగుట్ల రమేష్ , తుమ్మలపల్లి అనిల్, వడ్లమూడి శివరామకృష్ణ (చంటి), కాకర్ల అప్పారావు, దొడ్డ నరసింహారెడ్డి (అన్నబాబు) , రేగళ్ళ వీరారెడ్డి , సత్యనారాయణరెడ్డి , దుబ్బకు వందనం , వార వెంకన్న , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి కరువైన బూరుగుపూడి గ్రామం



**- గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం**

**- జ్యోతుల నెహ్రూ**

**కిర్లంపూడి (చైతన్యరథం) :**ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేస్తామని చెప్పి టిడిపి అధికారంలో ఉండగా జ్యోతుల నెహ్రూ చేసిన అభివృద్ధి తప్ప మళ్లీ బూరుగుపూడి గ్రామాన్ని పట్టించుకున్న వారు లేరని గ్రామాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో వుంచారని క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ, కిర్లంపూడి మండలం టిడిపి ఉపాధ్యక్షులు పాఠం శెట్టి రవి, నాయకులు కుంచే తాతాజీ అన్నారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సంతకాలు చేసిన ష్యూరిటీ బాండ్లను, పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పేరిట ప్రజలను స్థానిక ఎమ్మెల్యే మోసం చేశారని అన్నారు. గడిచిన 54 నెల కాలంలో గ్రామం గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. గ్రామంలో సమస్యలు తిష్ట వేసుకుని వున్నాయని పట్టించుకునే నాథుడే కరువయ్యారని వారు ఆరోపించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా, జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కర్ణాకుల పెద్దకాపు, పాఠం శెట్టి నాగేశ్వరరావు, పాఠం శెట్టి కొండరాజులు, బాలుకుల సుబ్బారావు (చిన్నోడు), కొప్పన పెద్దకాపు, నాని మహేష్, పాఠం శెట్టి సూరిబాబు, అడపా గణేష్, బో ద్దపాటి వీరబాబు, ఐటీడీపీ బోదిరెడ్డి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి చేతిలో అన్ని రంగాల్లోని ప్రజలు మోసపోయారు

**- రాష్ట్ర ప్రజలకు ధైర్యం చెప్పేందుకే భవిష్యత్తుకు గ్యారెంటీ భరోసా కార్యక్రమం**

**- నెల్లూరులో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం**



**నెల్లూరు (చైతన్యరథం):** మహానాడులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో వచ్చే ఎన్నికల్లో టీడీపీ గ్రాండ్ విక్టరీ సాధించడం తథ్యమని టీడీసీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు పేర్కొన్నారు. "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని 46,47వ డివిజన్ లలో పర్యటించి ఇంటింటికి కరప్రతాలు పంపిణీ చేశారు. చేశారు. అనంతరం మీనీ మేనిఫెస్టోలో పొందుపరుచని సూపర్ సిక్క్ పథకాలను ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పించారు. మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికీ మంచి నీరు, పూర్ టు రిచ్ పథకాలకు రాష్ట్ర ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. కల్లబొల్లి మాటలతో ఇంత కాలం ప్రజలను మోసం చేసిన అధికార వైసీపీ నేతలకు ఆ పథకాలకు లభిస్తున్న ఆదరణ చూసి గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతిలో అన్ని రంగాల్లో మోసపోయిన రాష్ట్ర ప్రజలకు ధైర్యం చెప్పేందుకు తాము భవిష్యత్తుకు గ్యారెంటీ భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు లాంటివన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడం... దాచుకోవడం తప్ప సాధించింది శూన్యమన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి నారాయణ గెలుపుకు కృషి చేస్తామని ప్రజలు సైతం నారాయణకు ఓటు వేసి గెలిపించాలని సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్ , టీడీపి నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

**కొత్తపేట (చైతన్యరథం):** గ్రామంలోని 6వ క్లాష్టర్ 146 వ బూత్ లో బండారు సత్యానందరావు పిలుపుమేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగినది. ఇంటింటికి వెళ్లి కుటుంబ వ్యక్తులను కలిసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే కార్యక్రమాలను, ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను తెలియ జేస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాసరావు,వాసంశెట్టి సత్యనారాయణ. విళ్ల మారుతి, టి. సీతామరాజు. దివ్వి సురేష్. కనకాల నాగ బంగారం. చిక్కం హనుమంతు, రాయి లక్ష్మణరావు, దూలం ప్రసాదు, కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు.



## జమ్మలమడుగులో ఇరు పార్టీల ఆత్మీయ సమ్మేళనం

**- టీడీపీ ఇంచార్జి చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి**

**జమ్మలమడుగు (చైతన్యరథం):** తెలుగుదేశం, జనసేన అధిష్ఠానాల ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇరు పార్టీల నాయకులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించినప్పుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పందించారు. ఆ తర్వాత నారా లోకేష్‌తో కలిసి పవన్ కళ్యాణ్ కలిసి చంద్రబాబు తో ములాఖత్ తర్వాత 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసేన కలిసి పోటీ చేస్తామని ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సైకో పాలన లో నరకం అనుభవిస్తున్న ప్రజల బాధలు తెలుసుకుని ఈ ప్రభుత్వం నుండి విముక్తి కలిగించడం కోసం కలిసి పని చేస్తామని చెప్పారు. జనసేన నాయకుడు అల్లం సూర్య నారాయణ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి పని చేస్తామని



చెప్పారు. జమ్మలమడుగు తాలూకాలో తెలుగుదేశం పార్టీతో కలిసి ప్రజా సమస్యల పైన పోరాడుతూ రానున్న ఎన్నికలలో జనసేన, టీడీపీ ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాగార్జున, శ్రీనివాసులు, జగదీష్, కిరణ్ రాయల్, వనం గురుకు మార్, సూర్య రాయల్, ధన్పాల్ రవి, పొన్నపురెడ్డి రామచంద్రారెడ్డి, సాయి, దువ్వూరు మురళి, అనిల్ కుమార్, నవీన్ రాయల్, పొంతల బాబు, ఐజయ్యా, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు

**- అధికారంలోకి రానున్నది తెలుగుదేశమే.. - గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల**



**గిద్దలూరు (చైతన్యరథం):** అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఇక స్థానం లేదని, పరిపాలించే అర్హత లేదని గిద్ద లూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుము ల అశోక్ రెడ్డి జగన్ ప్రభుత్వం పై మొండిపడ్డారు. బాబు ష్యూరి టీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్ర మంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 4వ వార్డులో పర్యటించిన అశోక్ రెడ్డి వార్డులో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించారు. ప్రజలకు మేలు చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజలను నట్టేట ముంచిందని, రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత వైసీపీ ప్రభుత్వానికి లేదని, రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని ప్రతీ ఒక్కరూ చంద్రబాబుకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మండిపాటు
- అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ కూడా నేరవేర్చలేదు
- రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలి



**అద్దంకి (చైతన్యరథం):** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం బల్లికురవ మండలం ఉప్పుమాగులూరు గ్రామంలో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లుగా చేస్తున్న అరాచక పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు మహిళలకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు ఇస్తానన్న పింఛన్ ఇచ్చాడా అని ప్రశ్నించారు? జగన్‌రెడ్డి మహిళలను మోసంచేసిన ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన దాఖలు లేవని అన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు మేనిఫెస్టోలో పొందుపరిచిన మహిళల సంక్షేమ కోసం మహాశక్తి ,బీసీల రక్షణ చట్టం మరియు ప్రణాళిక బద్ధంగా పేదలందరినీ ఆర్థిక అభివృద్ధి పెంచడం కోసం పూర్ టు రిచ్ కార్యక్రమం చేపడతామని తెలిపారు. మహానాడు వేదికగా తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహాశక్తి అన్నదాత సుఖీభవ, యువగళం నిధి, ఇంటింటికి మంచినీరు, బీసీలకు చట్టం గురించి దూరదృష్టితో ఆలోచించి సంక్షేమ అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచడం కోసం ఈ పథకాలను రూపొందించడం జరిగిందని తెలిపారు. పేదల కోసం పేదల కడుపు నింపడం కోసం చంద్రబాబు ఇచ్చిన అన్నా క్యాంటీన్లు పండుగలకు ఇచ్చిన కానుకలు, పెళ్ళికానుకలు వంటి పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు, అలాంటి పథకాలను రద్దు చేసిన జగన్ రెడ్డి పేదల పక్షపాతి ఎలా అవుతారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మన పక్కనే ఉన్న పొరుగు రాష్ట్రాలు ఏపీలోని పాలన అస్తవ్యస్తం గురించి అభివృద్ధి వినాశనం గురించి హేళన చేస్తుంటే జగన్ రెడ్డికి చీమకుట్టినట్లుగా లేకపోవడం సిగ్గుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు? విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచి పేదలని దోచుకుంటున్న జగన్ ఇంకా పేదల మనిషి అని చెప్పుకునే అర్హత లేదని స్పష్టం చేశారు,జగన్ రెడ్డిని గద్దెదించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు . సంపద సృష్టించి పేదరికం లేని సమాజం రూపొందించడమే చంద్రబాబు లక్ష్యమని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజలకు 2024 లో మంచి రోజులు రాబోతున్నాయని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## రాష్ట్రంలో కొనసాగుతున్న అప్రజాస్వామ్య పాలన : వేంపల్లె

**పాములూరు (చైతన్యరథం):** బ్రిటిష్ పాలన తలదన్నేలా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం టిడిపి నాయకుడు మల్లింగి పాపిరెడ్డి, ఆధ్వర్యంలో మండలంలోని అయ్యవారిపల్లి, పాములూరు గ్రామాల్లో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరిగి టిడిపి పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోకు చెందిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వల్లనే రాష్ట్రంలోని ప్రజలకు, భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని చెప్పారు. మహిళల కోసం మినీ మేనిఫెస్టోను నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దివాలా తీస్తుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, బండిరెడ్డి కృష్ణారెడ్డి, రామ చెన్నారెడ్డి, రామసుబ్బారెడ్డి, పాములూరు చంటి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల దర్బార్, పోతిరెడ్డి శివ, పీరా సాహెబ్, వీరబద్ర, మడక శ్రీనివాసులు, జగన్నాథరెడ్డి, మహమ్మద్, వేమా కుమార్, కత్తులూరు మల్లి, జబిబుల్లా, ఈశ్వరయ్య, గొటూరు నాగభూషణం, ముత్తుకూరు లక్ష్మి నారాయణ, జయరామిరెడ్డి, ఆర్ వి రమేష్ పాల్గొన్నారు.



## బీసీలు బలహీనవర్గం కాదు.. బలమైన వర్గం

- కాకినాడ లో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం
- శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం




**రామచంద్రపురం (చైతన్యరథం):** ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడు తూ సమాజంలో సగం పైగా ఉన్న మనం బలహీన వర్గాలం కాదు.. బలమైన వర్గమేనని అన్నారు. మన హక్కులను మనం పోరాడి సాధించు కోవాలన్నారు. జ్యోతిరావు పూలే, అంబేద్కర్, వివి సింగ్, ఎన్టీఆర్ బీసీలకు చేసిన సేవలను ఆయన స్మరించారు. 18వ శతాబ్దంలోనే బిసి హక్కుల కోసం గళం విప్పి పూలే మనకు స్ఫూర్తిదాయకంగా నిలిస్తే, టిడిపి స్థాపన ద్వారా బిసిలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థలలో ఎన్టీఆర్ 27 శాతం రిజర్వేషన్లు ఇస్తే చంద్రబాబు దానిని 34 శాతానికి తీసుకు వెళ్ళారని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల రిజర్వేషన్లు 27 శాతానికి పడిపోవడం వల్ల 16 వేల మంది బిసిలు స్థానిక సంస్థలలో పదవులు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసి హక్కుల పరిరక్షణకు జరిగే ఈ పోరాటానికి టిడిపి పెద్దన్న పాత్ర పోషిస్తోందని, మిగిలిన పార్టీలు, కుల సంఘాల నాయకులు కూడా టిడిపితో కలిసి రావాలని సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. వివిధ ఉప కులాలుగా ఉన్న బిసిలంతా ఒకే వేదిక మీదకు వచ్చి పోరాడితే తప్ప మన హక్కులు మనం సాధించుకోలేమని చెప్పారు. లిఈ పోరాటం ఏ కులానికీ వ్యతిరేకం కాదని, బిసిల సంక్షేమం, హక్కుల సాధన కోసం మాత్రమేనని చెప్పారు. జిల్లా నుండి మంత్రి పదవి తీసుకున్న చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అగ్రకులాల ముందు మోకరిల్లిన కుసంస్కారి అని మండిపడ్డారు. లిబిసిలకు 56 కార్పొరేషన్లు ఇచ్చానని చెబుతున్న పెద్ద మనిషి చెల్లుబోయిన వేణు 56 రూపాయలైనా బిసిలకు రుణమిచ్చావా అని ప్రశ్నించారు. బిసిల నుండి మంత్రి అయిన కుడుపూడి ప్రభాకరరావు వంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఆత్మగౌరవంతో బతకాలని వేణుకు ఆయన సలహా ఇచ్చారు.



ధర్మవరం పట్టణంలో గల టీడీపీ కార్యాలయంలో ముదిగుబ్బ మండలం పోడరాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వైసీపీ నాయకుడు గుర్రం కరుణాకర్, ధర్మవరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పోడరాళ్లపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారా..?

- వ్యవసాయ శాఖ మంత్రి ఎవరో కూడా రాష్ట్ర ప్రజలకు తెలియదు
- కంది, ఆముదం పంటలు డేంజర్ జోన్ లో ఉన్నాయి
- వైరస్, పురుగు సోకి పంటలు మొత్తం దెబ్బతింటున్నాయి



**రాప్తాడు (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారో లేదో అర్థం కావడం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. అసలు రాష్ట్ర ప్రజలకు వ్యవసాయ శాఖ మంత్రి ఎవరో కూడా తెలియదని ఆమె విమర్శించారు. రామగిరి మండలంలో వైరస్, పురుగు సోకి దెబ్బతిన్న కంది పంటను ఆమె పరిశీలించారు. రైతులతో కలిసి కంది, ఆముదం పంటలను పరిశీలించి తెగుళ్ళకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఇప్పటికే వేరుశనగ, టమోటా వంటి వాణిజ్య పంటలు కోల్పోయామని ఇప్పుడు తెగుళ్లు, పురుగు సోకడం వల్ల కంది, ఆముదం పంటలు కూడా దెబ్బతింటున్నాయని అన్నారు వ్యవసాయ శాఖ అధికారులు కనీసం సలహాలు ఇవ్వడం లేదన్నారు ఈ పంటను కాపాడుకునేందుకు పురుగు మందులు పిచికారి చేసిన ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కనీసం దీని నివారణకు ఏం చేయాలన్నది కూడా చెప్పేవారు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రైతుల విషయంలో జగన్ ప్రభుత్వం దారుణమైన నిర్లక్ష్యంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప కనీసం పంటల వైపు తొంగి చూసే వారు కూడా లేరని అన్నారు. ఇప్పటికే వేరుశనగ పంట నష్టపోయి రైతులు చాలా కష్టాల్లో ఉన్నారని కనీసం ఉన్న ఆముదం కంది పంటల ద్వారా అయినా గట్టెక్కుదాం అనుకున్న వారికి నిరాశే ఎదురవుతోందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు పొలాల వైపు చూడటం లేదని.. దీనిని పర్యవేక్షించే నేతలు ఎవరూ లేరన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా వ్యవసాయ శాఖ మంత్రి పర్యటనలు చేసి రైతుల పొలాలను చూశారా అని నిలదీశారు. వైసీపీ నాయకులకు ఎంతసేపు రియల్ ఎస్టేట్లు, బెదిరింపుల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని విమర్శలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కంది ఆముదం పంటలకు సోకిన వైరస్, పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులకు తగిన సలహాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

## పసుపుమయమైన నారాయణరెడ్డిపేట

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం
- హాజరైన వేలాది మంది టీడీపీ అభిమానులు, కార్యకర్తలు



**నెల్లూరు (చైతన్యరథం):** 1వ డివిజన్లో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు మహాశక్తి కార్యక్రమాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ పరిశీలకులు రాచమల్లు శ్రీనివాసలురెడ్డి నిర్వహించారు. వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. అధికారం లేకున్నా నా వెంట నడిస్తే కష్టాలు ఉంటాయని తెలిసినా మీరు చూపించిన ఈ అభిమానానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. మీ అందరి ఆశీస్సులు చంద్రబాబు నాయుడుపై స్థానిక ఎమ్మెల్యేగా నాపై ఎల్లప్పుడూ ఉండాలని, మీలాంటి సామాన్య కుటుంబీకుడు ఎమ్మెల్యే అయితే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలాగా ఉండాలనే విధంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటే అభివృద్ధి మరియు సంక్షేమం రెండు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్నీ రమణయ్య, టిడిపి నాయకులు కుడుముల చిరంజీవి, జావిద్, దాట్ల.చక్రవర్ధన్ రెడ్డి,జాన గిరిబాబు, ఓటురు సురేంద్ర యాదవ్,షేక్ కరీముల్లా, రాచూరు జానకిరామయ్య, ప్రసాద్, యనమల శేషు, దొంతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగన్ అవసరం లేనేలేదు



**- ఒక్క ఛాన్స్ మాయతో రాష్ట్రాన్ని నిలువునా తాకట్టు పెట్టిన వ్యక్తి జగన్ రెడ్డి**

**- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**

**నందిగామ (చైతన్యరథం):** బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం 13వ వార్డు రామన్నపేట బస్ స్టాండ్ సెంటర్ నందు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి చేకూరే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, పట్టణ టీడీపీ నేతల బృందంతో కలిసి ష్యూరిటీ బాండ్లను ప్రజలకు అందజేశారు. సైకో జగన్ రెడ్డిచే ఏపీ పీడించబడుతుందని, రాష్ట్రమంతటా అధికారపార్టీ పిల్ల సైకోలు ఇసుకను మింగి అనకొండలుగా మాధిరి అభ్యాగుల ప్రాణాలను సైతం వారి ధనదాహార్తికి బలిపెడ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందో.. లేదో అర్థం కావడం లేదన్నారు. ప్రతిపక్షనేతలు ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తుంటే పోలీస్ యంత్రాగం మా చుట్టూ తిరుగుతూ ఉంటారు. ఎక్కడికక్కడ మమ్మల్ని నిర్బంధించాలని అధికారపార్టీ నేతలు అధికారాన్ని అడ్డంపెట్టుకొని చేయని పనులు లేవన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, రాష్ట్రం తిరిగి గాడిన పడాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



**- కోవెలమూడి రవీంద్ర వెల్లడి**

**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 19వ డివిజన్ అధ్యక్షుడు రామరాజు రాళ్లబండి నేతృత్వంలో ఇంటింటికి తిరిగి బాబు ష్యూరీటి భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను టీడీపీ నేతలు అందజేశారు. అనంతరం డివిజన్‌లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రజలకు వచ్చి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ తరపున సంక్షేమఫలాలు అందిస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. ప్రతి కుటుంబాన్ని వ్యక్తిగతంగా కలుస్తున్నామని, వైసిపి ప్రభుత్వం వివిధ కారణాలు చూపుతూ ఆపేసిన పథకాలను, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తామని తెలిపారు. చంద్రబాబునాయుడు సంతకంతో కూడిన హామీపత్రాన్ని అందజేస్తున్నామని, కోవెలముడి రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో రాళ్లబండి రామరాజు, చంద్రగిరిబాబు, అబ్దుల్ రహీం, పరిమి రమేష్, ఆంజనేయులు, సాంబశివరావు, గురువులు, పులి కృష్ణ, విజయలక్ష్మి, బత్తుల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రం మళ్ళీ గాడిన పడాలంటే..

# చంద్రబాబు అధికారంలోకి రావాలి : ముద్దరబోయిన

**నూజివీడు (చైతన్యరథం):** ముసునూరు మండలం, లోపుడి పంచాయితీ బాసవరపాడు గ్రామంలో జరిగిన బాబు ష్యురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచి తెలుగుదేశం మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి అన్నారు. ఆంధ్ర రాష్ట్రం మళ్ళీ గాడిన పడాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి అన్నారు. జగన్ రెడ్డి ఆకాశంలో కాకుండా భూమిపై తిరిగితే రోడ్లపై గుంటలు కనబడతాయి, గుంతల రోడ్ల వల్ల వందల మంది ప్రాణాలు కోల్పోయారు నూజివీడు నియోజక వర్గంలో గుంతల రోడ్ల వల్ల చాలామంది మరణిం చారు. ఇప్పుడు ఏదో ముఖ్య మంత్రి సైకో జగన్ వస్తున్నాడని రోడ్లకు మేకప్ లు వేస్తున్నారు అన్నారు. నాసిరకం మద్యం వల్ల 30 వేల మంది ప్రాణాలు




కోల్పోయారు, మద్యంలో కలిపే పదార్థాలు ఏంటో కూడా ఎవరికీ తెలియదు తనిఖీ చేసే అధికారం ఎక్సైజ్ పోలీసులకు తీసేసాడ, జగన్ రెడ్డి 2లక్షల 50 వేల కోట్లు దోచేసి తాడేపల్లి ఖజానా నింపుకున్నాడు, పంచభూతాలను మింగేసిన నూజివీడు ఎమ్మెల్యే మేఖ ప్రతాప్ అప్పారావు కు సాగర్ నీళు తీసుకురావడం, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం చేతకాలేదన్నారు. వెయ్యి రూపాయలకు ఆరోగ్యశ్రీ అని చెప్పి నేడు బ్లీచింగ్ చల్లే దిక్కు కూడా లేదు అన్నారు. చంద్రబాబు ఐటీ విప్లవంతో లక్షల జీతాలతో ఉద్యోగాలు ఇస్తే.. జగన్ రెడ్డి 5వేలతో ఫిష్ మార్కెట్లు మటన్ మార్కెట్ లో ఉద్యోగాలు అంటున్నాడు, లైట్లు, పంపులు, పారిశుద్ధ్య పనులు, రోడ్లు వేయాల్సిన పంచాయితీ నిధులను దారి మళ్లించి జీతభత్యాలు ఇస్తున్నాడు అన్నారు.

# బీసీలు, దళితులే లక్ష్యంగా పోలీసు కేసులు

**- కాలవ శ్రీనివాస్ ఆక్షేపణ**

రాయదుర్గం (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీసులు ఎడాపెడా కేసులు నమోదుచేయడం అన్యాయమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ఆక్షేపించారు. టిడిపిలో చురుకుగా ఉన్న నాయకులను ఇబ్బంది పెట్టాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసులు పెట్టిస్తున్నాడని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీసులను అడ్డుపెట్టుకుని తమ వారిని భయపెట్టే కుట్ర జరుగుతోందన్నారు. వైసీపీ వారు ఫిర్యాదు చేసిందే తడవుగా కేసులు పెట్టడమేమిటని ప్రశ్నించారు. బొమ్మనహాల్ మండలం డి.హెూన్నూరులో స్థానిక వైకాపా నాయకుడు ఫిర్యాదు ఇస్తే, మాజీ సర్పంచ్ వాల్మీకి కేశప్పపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు పెట్టి సోమవారం రిమాండుకు పంపారన్నారు. అయితే కోర్టు స్టేషన్ బెయిలివ్వాలని ఆదేశించడంతో కేశప్పను ఎలాగైనా జైలుకు పంపాలన్న వైసీపీ నాయకుల కుట్రలు ఫలించలేదన్నారు. పార్టీలో ఆయన క్రియాశీలకంగా పనిచేస్తున్నారన్న కసితోనే కేశప్పపై ఎమ్మెల్యే కక్షగట్టాడన్నారు. జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం ముసుగులో దర్గా హెూన్నూరులో కొప్పరం మనోహర్ అనే వైసీపీ నాయకుడు తనను, వాల్మీకి కేశప్పను ఇష్టారీతిన మాట్లాడాడన్నారు. ఎలాంటి ఆధారాలతో తమపై ఆరోపణలు చేశావని సదరు మనోహరును ప్రశ్నించిన కేశప్పపై అన్యాయంగా



కేసు పెట్టారన్నారు. కనేకల్లు మండలం హనకనహాల్ గ్రామానికి చెందిన దళిత యువకుడు వెట్టి అంజిబాబు సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే అవినీతిని ప్రశ్నించాడని వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధుల ఫిర్యాదు మేరకు సోమవారం స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. మరి మంత్రిగా పనిచేసిన తనపై చాలా అసభ్యంగా, అత్యంత అభ్యంతరకరంగా వైసీపీ వారు పెడుతున్న సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని కాలవ సూటిగా ప్రశ్నించారు. సదరు పోస్టులపై పలుమార్లు తాము ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవన్నారు. ఇలా ఎంతకాలం ఏకపక్షంగా కేసులు పెడతారని నిలదీశారు. ఎమ్మెల్యే ఒత్తిడితో అన్యాయంగా తమ పార్టీ వారిని ఇబ్బంది పెడితే తాము ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## బాబు ష్యురిటి - ప్రజల బంగారు భవిష్యత్తుకు గ్యారెంటీ

**- కరణం రామ్మోహన్ చౌదరి**

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం,కంబదూరు మండలం, రాంపురం మరియు ఐపార్సపల్లి గ్రామాలలో బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల పార్టీ కన్వీనర్ కె శివన్న అధ్యక్షతన , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎమ్మెల్యేఉన్నం హనుమంత రాయ చౌదరి, సీనియర్ నాయకులు మోరెపల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో రాంపురం, ఐపార్స్‌పల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ.. ఈ సందర్భంగా రచ్చబండ వద్ద టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి మాట్లాడారు..రాబోయేది టీడీపీనే అన్నారు.



# టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యాచరణ సమావేశం

**- కన్నా లక్ష్మీనారాయణ, బొత్రా వెంకట అప్పారావు**

**సత్తెనపల్లి (చైతన్యరథం):** సత్తెనపల్లి పట్టణంలోని రఘురాం నగర్ కాలనీలో మాజీ మంత్రి కన్నా క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ సమావేశంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ మరియు జనసేన పార్టీ సమన్వయకర్త బొత్రా వెంకట అప్పారావు పాల్గొన్నారు. మాజీ మంత్రి ,టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, నిరంకుశ పరిపాలనను తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీలు సంయుక్తంగా క్రింది స్థాయిలో తీసుకువెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. జనసేన పార్టీ సమన్వయకర్త బొత్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పరిపాలన గురించి కిందిస్థాయిలో జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీలు సమన్వయంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఇరు పార్టీల నేతలు రాబోయే రోజుల్లో ఉమ్మడి కార్యచరణ గురించి చర్చించారు సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల అధ్యక్షులు,జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల అధ్యక్షులు ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు.



### వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని

## నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

**- మండిపడ్డ తెలుగు దేశం పార్టీ నాయకులు**

**మడకశిర (చైతన్యరథం) :** వైసీపీ నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి టీడీపీ నాయకులు పైన అవాస్తవాలను మాట్లాడడం జరిగింది. నిజంగా ప్రజా స్వామ్యబద్ధంగా పరిపాలించే నాయకులైతే ప్రజలవద్దకు వెళ్దాం ప్రజాస్వామ్యంలోనే తేల్చుకుందాం అంతేకానీ వ్యక్తిగత దూషణలు బెదిరింపులో చేయడం మానుకోకపోతే రాబోవు ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలు తరిమికొట్టే రోజులు ఎక్కువ దూరం లేదని చెప్పేసి వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడకశిర పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మనోహర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భక్తర్ సాబ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



### మూడోసారి గెలిస్తే ..

# మూడో ఆర్థిక శక్తిగా భారత్ : ప్రధాని మోడీ



**ఇండోర్:** ప్రపంచదేశాల్లో భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలుస్తుందని నిపుణులంతా చెబుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. మూడోసారి తాను ఇక్కడే ఉంటే (ప్రధాని స్థానంలో) మన దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానంలోకి తీసుకు వెళ్లే పూచీ తనదని హామీ ఇచ్చారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియవస్తుండటంతో ప్రధాని సుడిగాలి పర్యటన జరుపుతున్నారు. బెటుల్, షాజపూర్, జబువా ర్యాలీల్లో పాల్గొంటున్నారు. షాజాపూర్ ఎన్నికల ర్యాలీలో మంగళవారంనాడు ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని మధ్యప్రదేశ్ నుంచి తమకు రిపోర్టులు అందుతున్నాయని, కాంగ్రెస్ ఓటమిని అంగీకరించక తప్పదని అన్నారు.

అవినీతి, లూటీలు చేయడం హస్తానికి (కాంగ్రెస్) బాగు తెలుసునని, కాంగ్రెస్ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ వినాశనం తప్పదని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. "కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలు మోదీ గ్యారెంటీల ముందు నిలవవు. మోదీ గ్యారెంటీ ఇచ్చారంటూ ఆ హామీని నెరవేర్చితీరుతారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ వినాశనం తప్పదనే విషయం ప్రజలందరికీ తెలుసు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ అవినీతి, ప్రభుత్వ ఖజానా లూటీలను నిలువరించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. దేశ ప్రజలు చైనాలో తయారైన మొబైల్ ఫోన్స్‌ను వాడుతున్నారంటూ రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలను మోదీ తిప్పికొట్టారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక జ్ఞాని దేశంలోని ప్రజలంతా చైనా మొబైల్స్ వాడుతున్నారని చెప్పడం తాను విన్నానని, వీళ్లంతా ఏ ప్రపంచంలో ఉన్నారో తెలియదని, వాస్తవాన్ని చూడలేని వాళ్లని మోదీ విమర్శించారు.

మొబైళ్ల తయారీలో భారత్ ప్రపంచ దేశాల్లో రెండో పెద్దదేశమని అన్నారు. ప్రపంచదేశాల్లో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్‌ను త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలుపుతామని అన్నారు. కాగా, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 17న జరుగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

## ఎర్ర చందనం సాగు, ఎగుమతులపై ఆంక్షలు తొలగింపు




**ఢిల్లీ:** ఎర్రచందనం సాగు,ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు తొలగించింది. ఈ మేరకు కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ కీలక ప్రకటన చేశారు.సంక్లిష్ట వాణిజ్య ప్రక్రియ సమీక్ష నుంచి ఎర్ర చందనం తొలగించినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భూపేందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. రైతులు ఇకపై ఎర్రచందనం సాగు చేసుకోవచ్చని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ప్రకటించారు. ఇటీవల స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగిన కన్వెన్షన్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై రైతులు ఎర్రచందనాన్ని పండించి, ఎగుమతి చేయడానికి వీలుపడుతుందని వెల్లడించారు.

2004 నుంచి భారత్‌లో లభ్యమయ్యే ఎర్రచందనం సంక్లిష్ట వాణిజ్య ప్రక్రియ సమీక్ష కింద ఉండటంతో సాగు, ఎగుమతులపై నిషేధం విధించామన్నారు. సంక్లిష్ట వాణిజ్య ప్రక్రియనుంచి తొలగించడం వల్ల రైతులకు ఎర్రచందనం సాగుకు ప్రోత్సాహం లభిస్తుందని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### మధ్యప్రదేశ్ ఎన్నికల్లో


## కాంగ్రెస్ ప్రభంజనం: రాహుల్ గాంధీ



**విదిష:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం వీస్తోందని, 145 నుంచి 150 సీట్లను తాము గెలుచుకోవడం ఖాయమని ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల అనంతరం కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేసిందని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ తుఫాన్ రాబోతోందని అన్నారు. రాష్ట్ర ప్రజల వాణిని ప్రధాని మోదీ అణిచివేస్తున్నారని, ప్రజలను వంచిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని విదిషలో మంగళవారంనాడు జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ, ఐదేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని, అయితే బీజేపీ నేతలు నరేంద్ర మోదీ, శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని చేజిక్కించుకున్నారని విమర్శించారు. తద్వారా ప్రజల వాణిని అణగదొక్కారని అన్నారు. ప్రజా తీర్పును, ప్రజలు వంచించారని ఆరోపించారు. ఈసారి మాత్రం కాంగ్రెస్ తుఫాన్ ఖాయమని, 230 అసెంబ్లీ స్థానాల్లో 145 నుంచి 150 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. ఈ విషయాన్ని రాసి పెట్టుకోండని అన్నారు. తాను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించానని, కాంగ్రెస్ గాలులు బలంగా వీస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అహింసాయుత సైనికులు వంటివారని, విపక్షాలను ఓడించేందుకు హింసకు పాల్పడరని, ప్రేమే ఆయుధంగా బీజేపీని అధికారం నుంచి తరిమికొడతామని రాహుల్ అన్నారు. కర్ణాటకలో ఈ ఏడాది ప్రారంభంలో జరిగింది ఇదేనని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ బీజేపీని తరిమికొట్టామని, హింసతో కాకుండా కేవల ప్రేమతోనే తాము ఈ విజయాలు సాధించామని అన్నారు. కర్ణాటకలో 40 శాతం కమిషన్ల ప్రభుత్వాన్ని సాగనంపామని, మధ్యప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. కాగా, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 17న జరుగనున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

# బిజెపిలో దళితులకు ఎదుగుదల ఉండదు

### - బిజెపి ఎంపీ సంచలన వ్యాఖ్యలు



**బెంగళూర్ :** తాము అధికారంలోకి వస్తే.. దళితుల అభ్యున్నతి కోసం రకరకాల పథకాలు తీసుకొస్తామని, వారికి ఉన్నత పదవులు ఇస్తామంటూ రాజకీయ పార్టీలు చేసే హామీలు అన్నీ ఇన్నీ కావు. 'ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి, మీ తలరాతలే మార్చేస్తాం' అంటూ ప్రతిజ్ఞలు చేస్తారు. మరి.. రాజకీయ పార్టీలు వాటికి కట్టుబడి ఉంటున్నాయా? ఈ సంగతులేమో కానీ, కర్ణాటకకు చెందిన ఓ బీజేపీ ఎంపీ మాత్రం సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు దళితులైతే, బీజేపీలో మీకెప్పుడూ ఎదుగుదల ఉండదంటూ స్వంత పార్టీపైనే బాంబ్ పేల్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆ బీజేపీ ఎంపీ పేరు రమేశ్ జగజినాగి. విజయపురలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "మీరు దళితులైతే బీజేపీలో ఎదగడానికి అవకాశం ఉండదు. ఇతర ధనిక నాయకులు లేదా గౌడలు (వొక్కలిగాలు) ఉంటే.. ప్రజలు వారికే మద్దతు ఇస్తారు. కానీ దళితులుంటే మాత్రం ఎవరూ మద్దతు ఇవ్వరు. ఇది మాకు తెలుసు, ఇది చాలా దురదృష్టకరం" అని కుండబద్దలు కొట్టారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడ్యూరప్ప కుమారుడు బీవై విజయేంద్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ హైకమాండ్ నియమించడం వల్లే ఆయన ఈ అసంతృప్తి వ్యక్తం చేశారు. దళితుల్ని పార్టీలో అస్సలు పట్టించుకోరన్న కోణంలో ఆయన మండిపడ్డారు.

ఇదే సమయంలో.. విజయేంద్రను పార్టీ అధ్యక్షుడిగా నియమించడంపై బీజేపీ హైకమాండ్‌పై కూడా జగజినాగి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రాష్ట్రంలోని ఇతర పార్టీ నాయకులను కాదని, బీజేపీ హైకమాండ్ విజయేంద్రను పార్టీ అధ్యక్షుడిగా నియమించింది. యడ్యూరప్ప తనయుడు కావడం వల్లే పార్టీ హైకమాండ్ ఆయన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది" అని ఆయన విమర్శించారు. పార్టీలోని ఇతర రాజకీయ నాయకులకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. దీంతో.. కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో వివాదం చెలరేగింది. స్వంత పార్టీపైనే ఓ ఎంపీ ఇలా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారాయి.

ఇదిలావుండగా.. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడ్యూరప్ప, కుమారుడు, శిఖరిపుర ఎమ్మెల్యే అయిన బీవై విజయేంద్ర నవంబర్ 15వ తేదీన కర్ణాటక బీజేపీ యూనిట్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇంతకుముందు నళిన్ కుమార్ ఈ బాధ్యతలు చేపట్టగా, ఆయన స్థానంలో విజయేంద్ర నియమితులయ్యారు. కర్ణాటకలు ఎన్నికలు జరిగిన దాదాపు ఆరు నెలల తర్వాత బీజేపీ ఆ రాష్ట్ర అధ్యక్షుడ్ని ఎంపిక చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నవంబర్ 10వ తేదీన కర్ణాటక బీజేపీ అధ్యక్షుడిగా బీవై విజయేంద్రను నియమించారు.

## ప్రభుత్వ వ్యతిరేకత అస్సలే లేదు : రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్

**జైపూర్:** రాష్ట్రంలో ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేకత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ తెలిపారు. ప్రజలకు మంచి ప్రభుత్వాన్ని అందించామని, నీళ్లు, విద్యుత్, విద్య, ఆరోగ్యం, రోడ్ల అనుసంధానం వంటివి తమ ప్రభుత్వం కల్పించిదని చెప్పారు. రాజస్థాన్‌లో శాంతి భద్రతల పరిస్థితిగా మెరుగ్గా ఉందని అన్నారు.

"కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్ల పట్ల సానుభూతితో ఉందని, రాష్ట్రాన్ని నాశనం చేసిందని మోదీ చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే నక్సలైట్లకు మద్దతిచ్చి ఉంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం ఎందుకు డిస్మిస్ చేయలేదు? ఆ అధికారం వారికి ఉంది కదా? అంటే ఈ ఆరోపణల్లో నిజం లేనట్టే కదా. కేవలం ఎన్నికల సమయంలో ఇక్కడకు వచ్చి మతం పేరుతో ప్రజలను వాళ్లు రెచ్చగొడుతుంటారు" అని గెహ్లాట్ అన్నారు.

3 రాష్ట్రాల్లో గెలుస్తాం: నితిన్ గడ్కరి

కాగా, మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత నితిన్ గడ్కరి బీజేపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు జరుగుతున్న 5 రాష్ట్రాల్లో 3 రాష్ట్రాలు తప్పనిసరిగా గెలుచుకుంటామని చెప్పారు. మిజోరంలో తమ గెలుపు స్థానాలు పెరుగుతాయని,



తెలంగాణలో విజయం సాధిస్తామని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా బీజేపీ తప్పని సరిగా గెలుస్తుందనే నమ్మకం తనకుందని చెప్పారు. 20 ఏళ్లుగా శివరాజ్ సింగ్ ప్రభుత్వం చేసిన మంచి పనులు, గత 10 ఏళ్లుగా ప్రధాని మోదీ సారథ్యంలో చేసిన అభివృద్ధి పనులు కారణంగా మధ్యప్రదేశ్‌లో కూడా తప్పనిసరిగా గెలుస్తామని గడ్కరి జోస్యం చెప్పారు.

### తాత్కాలికంగా జైపూర్‌కు

## మకాం మార్చిన సోనియాగాంధీ



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రం కావడం, ఉదయమైతే విషపూరిత పొగమంచు కమ్మేస్తుండటంతో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అప్రమత్తమయ్యారు. శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్న ఆమె వైద్యుల సలహా మేరకు జైపూర్‌కు తాత్కాలికంగా మకాం మార్చారు. వాయునాణ్యత కలిగిన ప్రాంతానికి తాత్కాలికంగా వెళ్లాలని వైద్యులు సూచించారు. ఢిల్లీలో మంగళవారంనాడు వాతావరణ నాణ్యతా సూచీ 375కు చేరింది. ఇది తీవ్రమైన కేటగిరిగా పరిగణిస్తారు. ఇదే నాణ్యతా సూచీ జైపూర్‌లో 72గా ఉంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ మంగళవారం రాత్రి జైపూర్ వెళ్లి అక్కడి నుంచి బుధవారంనాడు ఛత్తీస్‌గఢ్ వెళ్తారు. సోనియాగాంధీ గత సెప్టెంబర్‌లో ఫీవర్ లక్షణాలతో ఢిల్లీలోని సర్ గంగారాం ఆసుపత్రిలో చేరారు. ఆ మరుసటి రోజు డిశ్చార్జి అయ్యారు. శ్వాససంబంధిత సమస్యలతో గత జనవరిలో కూడా ఇదే ఆసుపత్రిలో ఆమె చికిత్స తీసుకున్నారు. ఢిల్లీలోని కాలుష్యం కారణంగా సిటీని విడిచి తాత్కాలికంగా బయట ప్రాంతాలకు సోనియాగాంధీ వెళ్లడం ఇదే మొదటిసారి కాదు. 2020 శీతాకాలంలో కూడా ఆమె వైద్యుల సలహా మేరకు గోవా వెళ్లారు.

# మయన్మార్‌లో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య సరిహద్దులు దాటిన 5వేల మంది

మయన్మార్ సైన్యానికి, తిరుగుబాటుదారులకు మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణ నేపథ్యంలో 5,000 మంది మయన్మార్ జాతీయులతో పాటు, పొరుగు దేశానికి చెందిన 39 మంది ఆర్మీ సిబ్బంది కూడా సోమవారం సాయంత్రం భారతదేశంలోకి ప్రవేశించి, జోఖౌతార్ వద్ద మిజోరం పోలీసుల ముందు లొంగిపోయారు.

మయన్మార్‌లోని చిన్ రాష్ట్రంలో వైమానిక దాడులు, కాల్పుల కారణంగా సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తత గణనీయంగా పెరిగింది. సామాన్యులు భయంతో భారతదేశంలోకి ప్రవేశిస్తున్నారు. 24 గంటల్లో 5000 మందికి పైగా ప్రజలు భారత సరిహద్దుల్లోకి ప్రవేశించారని వారిలో 39 మంది సైనిక సిబ్బంది కూడా ఉన్నట్లు మిజోరం పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం మయన్మార్ PDF.. మయన్మార్ ఆర్మీ పోస్ట్‌పై దాడి చేసింది. సోమవారం PDF రెండు మయన్మార్ పోస్ట్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఫలితంగా మయన్మార్ సైనిక సిబ్బంది మిజోరంలో తలదాచుకున్నారు. వీరిలో 39 మంది మిజోరం పోలీసుల ఎదుట లొంగిపోయారు.

వీరిలో 21 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో ఎనిమిది మందిని చికిత్స కోసం ఐజ్వాల్‌కు తరలించారు, మిగిలిన వారిని చంపైలోని జిల్లా ఆసుపత్రిలో చేర్చారు, అని లాల్బియాక్తంగా చెప్పారు. కానీ మయన్మార్ సైన్యం వైమానిక దాడులు చేస్తుందో లేదో మాకు తెలియదంటూ IGP చెప్పారు.

**మిజోరాంలోకి ప్రజలు ఎందుకు ప్రవేశిస్తున్నారు?**

మిజోరాంలోని చంపై జిల్లా డిప్యూటీ కమిషనర్ (డిసి) జేమ్స్ లాల్రించనా మాట్లాడుతూ.. మయన్మార్‌లోని పాలక జుంటా మద్దతు ఉన్న భద్రతా దళాలకు, మిలీషియా గ్రూప్ 'పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్'కు మధ్య ఆదివారం సాయంత్రం భీకర కాల్పులు జరిగాయి. చంపై జిల్లా పొరుగు దేశంలోని చిన్ రాష్ట్రంతో సరిహద్దును పంచుకుంటుంది. ఈ కారణంగా ప్రజలు మిజోరాంలోకి ప్రవేశిస్తున్నారు. భారత సరిహద్దుకు సమీపంలోని చిన్ రాష్ట్రంలోని ఖవ్మావి, రిఖౌదర్‌లోని రెండు సైనిక స్థావరాలపై PDF దాడి చేయడంతో పోరాటం ప్రారంభమైందని ఆయన చెప్పారు. ప్రతిస్పందనగా మయన్మార్ సైన్యం ఖవ్మావి, రిఖౌదర్ గ్రామాలపై వైమానిక దాడులు చేసింది.

39 మంది మయన్మార్ ఆర్మీ సిబ్బందిని మంగళవారం భారత వైమానిక దళం విమానం ద్వారా తమ దేశానికి తిరిగి పంపించారని ధృవీకరించని



నివేదికలు ఉన్నప్పటికీ, మిజోరం పోలీసు అధికారులు ఈ సమాచారాన్ని ధృవీకరించలేకపోయారు. సోమవారం నుండి మయన్మార్ వైపు ప్రశాంతంగా ఉన్నట్లు నివేదించబడినప్పటికీ, స్థానిక అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. తదుపరి బాంబు దాడులు లేదా కాల్పులు జరిగే అవకాశం గురించి భారతదేశం వైపు గ్రామాలను హెచ్చరిస్తున్నారు.

# సైనికులు శిబిరాన్ని సందర్శించిన నెతన్యాహు





గాజా స్ట్రిప్ కంచె సమీపంలోని అసెంబ్లీ పాయింట్‌లలో ఒక దానిలో కారకల్ బెటాలియన్‌లోని పురుషులు, మహిళా సైనికులను సోమవారం ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సందర్శించారు.

ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం మధ్య, ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మంగళవారం ఇజ్రాయెల్ ఆర్మీకి చెందిన మహిళా సైనికులను కలిసేందుకు వచ్చారు. దేశ రక్షణలో మీ పాత్ర ఎంతో ఉందని, ఇజ్రాయెల్‌లోని కారకల్ రెజిమెంట్‌కు అనుబంధంగా ఉన్నారని నెతన్యాహు తెలిపారు. మహిళా సైనికులను కలిసిన తర్వాత నెతన్యాహు మాట్లాడుతూ.. ఉగ్రవాదులను అంతమొందించిన కారకల్ రెజిమెంట్ మహిళా సైనికులతో తాను ఉన్నానని చెప్పారు. ఇజ్రాయెల్ సైన్యం యొక్క కారకల్ బెటాలియన్ 2000లో ఏర్పడిందని, ఇది ఇజ్రాయెల్ యొక్క మొదటి బెటాలియన్, ఇందులో పురుషులతో పాటు మహిళా సైనికులు కూడా నియమించబడ్డారన్నారు. ఈ బెటాలియన్ ఏర్పడటానికి ముందు, ఇజ్రాయెల్‌లోని మహిళలను నేరుగా యుద్ధానికి పంపలేదు. ఇది ఇజ్రాయెల్ యొక్క అత్యంత ప్రమాదకరమైన బెటాలియన్లలో ఒకటిగా పరిగణించబడుతుందన్నారు.

కారకల్ బెటాలియన్‌లోని సుమారు 200,000 మంది సైనికుల్లో దాదాపు 4వ వంతు మంది మహిళలు. 2009 నుండి, ఈ బెటాలియన్‌లో సుమారు 70 శాతం మంది మహిళలు ఉన్నారు. ఈ బెటాలియన్ ప్రధానంగా ఇజ్రాయెల్‌కు ఆనుకుని ఉన్న ఈజిప్ట్, జోర్డాన్ సరిహద్దుల్లో పెట్రోలింగ్‌లో పని చేస్తుంది.

**మహిళా సైనికులు 100 మంది హమాస్ యోధులను హతమార్చారు**

ఈ బెటాలియన్‌లోని సైనికులు ఇజ్రాయెల్ తయారు చేసిన టావోర్ అసాల్ట్ రైఫిల్స్‌ను ఉపయోగిస్తున్నారు. కానీ తర్వాత సంవత్సరాల్లో వారు M4 కార్బైన్లను, M16 రైఫిల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కారకల్ బెటాలియన్ మహిళా సైనికులు ఇప్పటివరకు దాదాపు 100 మంది హమాస్ యోధులను హతమార్చారు. ఈ మహిళా సైనికులను గాజా యుద్ధంలో హీరోలుగా చూస్తున్నారు. ఉత్తర గాజాలోని హమాస్ అవుట్‌పోస్ట్ మరియు శిక్షణ శిబిరంపై తమ 7వ ఆర్మర్డ్ బ్రిగేడ్ దాడి చేసిందని ఇజ్రాయెల్ ఆర్మీ IDF తెలిపింది. ఈ సమయంలో, హమాస్ యొక్క డజన్ల కొద్దీ ఆయుధాలు జప్తు చేయబడ్డాయి, 30 మంది యోధులు మరణించారు.

అసాల్ట్ రైఫిల్స్, క్షిపణులు, మోర్టార్లు, డ్రోన్లు, కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర సాంకేతిక పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు IDF తెలిపింది.

# సంక్షోభం నుండి ఇంకా పూర్తిగా బయటపడని శ్రీలంక: అధ్యక్షుడు విక్రమ్ సింఘే



కొలంబో: శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే సోమవారం తన ప్రభుత్వం యొక్క 2024 బడ్జెట్‌ను సమర్పించారు. నగదు కొరతతో ఉన్న ద్వీప దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకునే వరకు కఠినమైన సంస్కరణల అవసరాన్ని నొక్కిచెప్పారు. కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభంలో శ్రీలంక అధిక ద్రవ్యోల్బణాన్ని నియంత్రించగలిగినప్పటికీ, దాని ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకోవడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. "మేము పట్టాలు తప్పిన ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలపైకి తీసుకురాగలిగాము. ఇప్పటికీ, ప్రజలు కష్టాలను అనుభవిస్తున్నారు" అని ఆర్థిక మంత్రి కూడా అయిన విక్రమసింఘే అన్నారు. 2022 సెప్టెంబర్‌లో 70 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం ఈ ఏడాది అక్టోబర్‌లో 1.5 శాతానికి తగ్గిందని మంత్రి తెలిపారు. ద్వీప దేశం మరో దివాళా తీయకుండా ఉండాలంటే కఠిన సంస్కరణలు తప్పనిసరి అని ఆయన అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల నష్టాలను పూడ్చేందుకు రాష్ట్ర బ్యాంకులను ఏర్పాటు చేశారు. రెండు స్టేట్ బ్యాంక్‌ల షేర్లను ప్రజలకు, పెట్టుబడిదారులకు జారీ చేయాలని ఆయన ప్రతిపాదించారు, అయితే ప్రభుత్వం వాటి స్థిరత్వాన్ని కొనసాగించడానికి స్టేట్ బ్యాంక్‌లలోకి నగదును ఇంజెక్ట్ చేస్తుంది. 1.3 మిలియన్ల రాష్ట్ర ఉద్యోగులు, 700,000 మంది పెన్షనర్లకు జీవన వ్యయ భత్యాలు 2024 నుండి వరుసగా రూ. 10,000, రూ. 3,000 పెంచనున్నట్లు విక్రమసింఘే తెలిపారు. 20,000 వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉద్యోగులు గత వారం వీధి నిరసనలు నిర్వహించడంతో ఈ ప్రకటన వచ్చింది. ప్రభుత్వం ఇకపై డబ్బును ముద్రించదని లేదా రాష్ట్ర ఖర్చుల కోసం బాహ్య రుణాలు పొందలేదని ఆయన అన్నారు. భారతదేశంతో ట్రింకోమలీ ఆయిల్ ట్యాంకుల వ్యవసాయ అభివృద్ధి వంటి పెట్టుబడి ప్రాజెక్టులకు వ్యతిరేకంగా రాజకీయ ట్రేడ్ యూనియన్ నిరసనలకు దిగడాన్ని విక్రమసింఘే నిందించారు. రెవెన్యూ లోటును ఎత్తి చూపుతూ, ప్రభుత్వం రుణ వడ్డీగా 220 బిలియన్లు చెల్లించాల్సి ఉండగా, నెలవారీ రాష్ట్ర వ్యయ లోటు రూ. 168 బిలియన్లు మిగిలి ఉందని విక్రమసింఘే చెప్పారు.

# ఆసుపత్రి కిందే హమాస్ సొరంగం

**వీడియో విడుదల చేసిన ఇజ్రాయెల్ సైన్యం**



గాజా: గాజాలోని సామాన్య పౌరులను, ఆసుపత్రులను తమ రక్షణ కవచాలుగా హమాస్ ఉపయోగించుకుంటోందని ఆరోపణలు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం అందుకు సంబంధించిన సాక్ష్యాలను బయటపెట్టింది. గాజాలో భూతల పోరు సాగిస్తున్న ఐడిఎఫ్ దళాలు హమాస్‌కు చెందిన ఒక సొరంగాన్ని కనుగొన్నాయి. బుల్లెట్ ప్రూఫ్‌ను కల్గి ఉన్న ఆ టన్నెల్ చిన్నారుల ఆసుపత్రికి అనుసంధానించి ఉంది. ఆ ఆసుపత్రి వద్ద హమాస్ కమాండ్ రూమ్‌లో పెద్ద ఎత్తున ఆయుధాలు బయటపడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియోను ఐడిఎఫ్ దళాలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ ఏడో తేదీన దాడులకు నేతృత్వం వహించిన ఒక నేవీ అధికారి ఇంటికి సమీపంలో ఈ సొరంగాన్ని గుర్తించినట్లు ఐడిఎఫ్ దళాల అధికార ప్రతినిధి డేనియల్ హంగేరి ఆ వీడియోలో వెల్లడించారు. ఉపరితలానికి 20 మీటర్ల లోతున ఉన్న ఈ సొరంగానికి బుల్లెట్ ప్రూఫ్ డోర్ ఉన్నట్లు గర్తించామని డేనియల్& హంగేరి తెలిపారు. సొరంగంలోకి దిగి నడుచుకుంటూ వెళ్లగా అది చివరకు అల్ రాటిఎస్ ఆసుపత్రి వద్దకు చేరి ఆగింది. సోలార్ ప్యానెళ్లతో ఆ టన్నెల్‌కు విద్యుత్ సరఫరా జరుగుతున్నట్లు గుర్తించారు. యుద్ధానికి ముందు ఈ ఆసుపత్రిలో చిన్నారులకు, క్యాన్సర్ రోగులకు చికిత్స అందించేవారని డేనియల్ తెలిపారు. ఆసుపత్రి బేస్‌మెంట్ వద్ద హమాస్ కమాండ్ సెంటర్ ఉంది. అందులో రాకెట్ ప్రొపెల్లర్ గ్రెనేడ్లు, రైఫిళ్లు, ఆత్మాహుతి దాడులకు ఉపయోగించే బాడీవెస్ట్‌లు, ఇతర పేలుడు పదార్థాలను ఆయన గుర్తించారు. ఇక ఇజ్రాయెల్ నుండి కిడ్నాప్ చేసిన బందీలను హమాస్ ఈ టన్నెల్‌లోనే దాచి ఉంచినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి సొరంగంలో కొన్ని ఆధారాలను గుర్తించినట్లు డేనియల్ తెలిపారు. టన్నెల్లో ఓ బైక్ ఉందని, దానికి బుల్లెట్లు తాకిన గుర్తులు ఉన్నాయని, బహుశా అక్టోబర్ 7వ తేదీ దాడిలో దాని ఉపయోగించి ఉండవచ్చునని డేనియల్ తెలిపారు. ఇక్కడ మహిళల దుస్తులు, కుర్చీలకు కట్టిన తాళ్లు కన్పించాయని, ఇజ్రాయెల్‌లో కిడ్నాప్ చేసిన వాళ్లను ఇక్కడే బంధించి ఉంచినట్లు తెలుస్తోందని డేనియల్ చెప్పారు.

## నవజాత శిశువులకు తప్పని యుద్ధ కష్టాలు..



గాజాలో యుద్ధ పరిణామాలు నవజాత శిశువులపై కూడా దారుణంగా ఉన్నాయి. గాజా లోని అల్ షిఫా ఆసుపత్రిలో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడింది. దీంతో నెలలు నిండకుండానే తక్కువ బరువుతో పుట్టిన నవజాత శిశువులను ఇంక్యుబేటర్ల నుంచి బయటకు తీసి సాధారణ బెడ్స్ పై ఉంచాల్సి పరిస్థితి వచ్చింది.

ఆసుపత్రిలో విద్యుత్తు సరఫరా లేక చీకట్లతో రోగులు, శరణార్థులు అల్లాడుతున్నారు. వందల మంది రోగులు, శిశువులు చనిపోయే ప్రమాదం పొంచి ఉంది. శిశువులను, ఇతరులను తరలించేందుకు అవకాశమిస్తున్నామని ఇజ్రాయెల్ చెబుతున్నా అదంతా ఒట్టిదేనని గాజా ఆరోగ్యశాఖ అధికారులు అంటున్నారు. ఇంధనాన్ని సరఫరా చేశామని, హమాస్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఈ వాదనలను గాజా అధికారులు కొట్టిపారేస్తున్నారు. శనివారం నాటికి ఆసుపత్రిలోని చివరి జనరేటర్ పనిచేయడం మానేసింది. దీంతో ముగ్గురు శిశువులు, నలుగురు ఇతర రోగులు మరణించారు. మరో 36 మంది శిశువులు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నారు. శనివారం నాటికి అల్ షిఫా ఆసుపత్రిలో 1500 మంది రోగులున్నారు. మరో 1500 మంది వైద్య-సిబ్బంది, 20 వేల మంది వరకూ శరణార్థులున్నారు. ఇజ్రాయెల్ హెచ్చరికలతో శరణార్థుల్లో చాలా మంది ఆదివారం ఆసుపత్రిని వీడారు. సోమవారం నాటికి 2,500 మంది మిగిలిపోయారు.